






# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 243 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 10 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 243 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 10 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# పాక్ దాడులను అప్పటికప్పుడే తిప్పికొట్టాం



- యుద్ధ విమానాలతో దాడికి పాక్ విఫలయత్నం
- జమ్మూ, రాజస్థాన్, పంజాబ్‌లపైకి ప్రయోగం
- విమానాశ్రయం, సైనిక కేంద్రాలే లక్ష్యం..
- ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించిన శత్రు దేశం
- 3 ఫైటర్ జెట్లసహా అన్నింటినీ చిత్తుచేసిన భారత సైన్యం

- 400 డ్రోన్‌లతో పాకిస్థాన్ దాడి... పౌర విమానాలను రక్షణ కవచంగా వాడుకుంది: విక్రమ్ మిస్రీ
- భారత్‌లోని 36 సరిహద్దు ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్ల దాడి
- 300-400 డ్రోన్లతో గురువారం రాత్రి దాడులకు పాల్పడిన పాక్
- భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా దాడులు
- పౌర విమానాలను రక్షణ కవచంగా పాక్ వాడుతోందని భారత్ ఆరోపణ

ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్

వివరాలు 2లో..

## తెలుగు జవాన్ మురళి వీర మరణం

- పాక్ జరిపిన కాల్పుల్లో ఏపీకి చెందిన జవాన్ మురళీ నాయక్ వీరమరణం
- వీర జవాన్‌ది ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా
- ఒక్కగానొక కొడుకు విగతజీవిగా మారడంతో తల్లి రోదన
- శనివారం స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం



**పెన్ పవర్ డెస్క్:**ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఆపరేషన్‌ను సహించలేని దాయాది పాకిస్థాన్ వక్రబుద్ధితో భారత సరిహద్దు ప్రాంతాలపై మిస్సైల్, డ్రోన్ దాడులకు తెగబడుతోంది. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్‌లో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందారు. ఈ వీర జవాన్‌ది ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని కల్లి తండా. గురువారం రాత్రి సరిహద్దు వెంబడి పాక్ కాల్పులు జరపగా మన సైన్యం కూడా దీటుగానే బదులిచ్చింది. ఈ ఎదురుకాల్పుల్లో మురళీ నాయక్ చనిపోయారు. మురళీ నాయక్ మరణ వార్త తెలుసుకున్న తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది.అల్లారుముద్దుగా పెంచిన ఒక్కగానొక కొడుకు విగతజీవిగా మారడంతో ఆ తల్లి ఏడుస్తున్న

వివరాలు 2లో..

## శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

- శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు
- అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది
- డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలతో సోదాలు
- బెదిరింపు ఈ-మెయిల్ మూలాలపై అధికారుల విచారణ

**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానా శ్రయంలో కలకలం రేగింది. విమానాశ్రయంలో బాంబు అమర్చినట్లు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి అధికారులకు ఈ–మెయిల్ ద్వారా బెదిరింపు సందేశం అందింది. ఈ సమాచారంతో అప్రమత్తమైన

వివరాలు 2లో..



## భానుడి భగభగ... ప్రకాశం జిల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత

- ప్రకాశం దరిమడుగులో 42°C, తిరుపతి గంగుడుపల్లెలో 41.3°C
- కోనసీమ ఆత్రేయపురంలో 63.7మిమీ, చొప్పెలలో 55మిమీ వర్షపాతం
- 3 మండలాల్లో తీవ్ర వడగాలులు, 23 మండలాల్లో వడగాలులు.
- అల్లూరి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో పిడుగులతో వర్షాలు.
- ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచన



వివరాలు 2లో..

## చంద్రబాబు దీన్ని ముందుగానే గుర్తించారు



- టీడీపీ రాజకీయ శిక్షణ తరగతులు మూడో రోజు విజయవంతంగా ముగింపు
- ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- రాజకీయాలు ప్రజాసేవకేనని, ఆర్థిక లబ్ధి కోసం కాదని పల్లా ఉద్బోధ
- ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయాలు, సంక్షేమ పథకాల ప్రస్తావన
- గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ ఆదేశాల మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న

వివరాలు 2లో..

## 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత పునరుద్ధరించాలన్న జగన్... హైకోర్టులో విచారణ వాయిదా



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి హైకో ర్టులో నిరాశ ఎదురైంది. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరు ద్ధరించాలని, ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ ఆయన గురువారం ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం...

వివరాలు 2లో..

- జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతపై ఏపీ హైకోర్టును ఆశ్రయించిన జగన్
- తనకు ప్రాణహాని ఉందని పిటీషన్‌లో పేర్కొన్న మాజీ సీఎం
- ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు... తదుపరి విచారణ వేసవి తర్వాతకు వాయిదా

## ప్రధాని మోడీ నివాసంలో కీలక భేటీ.. త్రివిధ దళాధిపతులు హాజరు



**పెన్ పవర్ డెస్క్:** భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ నివాసంలో శుక్రవారం (మే 9) కీలక భేటీ నిర్వహించారు. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి భారత త్రివిధ దళ ఉన్నతాధికారులు హాజరయ్యారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. గురువారం (మే 8) రాత్రి పాక్ చేసిన దాడులు, దానికి కౌంటర్‌గా భారత ప్రతిదాడులకు సంబంధించిన పరిణామాలను అధికారులను ప్రధానికి వివరించారు. ఉద్రిక్తతల వేళ త్రివిధ దళాధిపతులతో ఒకేసారి ప్రధాని భేటీ కావడంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, ఆపరేషన్ సిందూర్‌కు కౌంటర్‌గా గురువారం (మే 8) రాత్రి భారత్‌లోని పలు ప్రాంతాలపై పాక్ దాడులకు ప్రయత్నించింది.

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## నాతో పెట్టుకుంటే.. ఏమవుతుందో తెలిస్తే...?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేసినా చేతికి మట్టి అంటకుండా చేసుకుంటారు. ప్రత్యర్థికి సానుభూతి కంటే తనపై వ్యతిరేకత రాకుండా చూసుకోవడంలో చంద్రబాబును మించిన వారు లేరు. జగన్ తరహాలో దూకుడుగా వ్యవహరించరు. అందుకే జగన్ అరెస్ట్ చేయాలని టీడీపీ సోషల్ మీడియాలో హోరెత్తిపోతున్నప్పటికీ తాను మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తూ కార్యకర్తలకు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో తనను యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో వేసిన జగన్ ను క్షమించి చంద్రబాబు వదిలేస్తారని అనుకోవడం కూడా అవివేకమే అవుతుంది.

**నష్టం చేకూరుస్తుందని...**

అయితే రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేసినా, ఏ కేసు నమోదు చేసినా అది జగన్ కు ప్లస్ గా మారి వచ్చే ఎన్నికల్లో తమకు నష్టం చేకూరుస్తుందని నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. అందుకే రాష్ట్ర పరిధిలో కాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నట్లే కనపడుతుంది. జగన్ కు ప్రధానంగా మద్యం కుంభకోణం మెడకు చుట్టుకునేలా ఉంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసింది. ఈ టీం మద్యం కుంభకోణంలో కీలక సూత్రధారులను ఇప్పటికే అరెస్ట్ చేసింది. రాజ్ కసిరెడ్డితో పాటు చాణక్య, దిలీప్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే తాజాగా ఈ మద్యం కుంభకోణం కేసులో ఈడీ ఎంటర్ కావడమే ఇప్పుడు ట్విస్ట్.

**సంకేతాలవేనా?**

కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడీ మద్యం కుంభకోణానికి సంబంధించిన వివరాలను అందించాలని స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను కోరినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలు చేతులు మారాయని, మనీలాండరింగ్ కూడా పెద్దయెత్తున జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ విచారణకు సిద్ధమయింది. అంటే ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి జగన్ కు స్పష్టమైన సంకేతాలు అందినట్లే అనుకోవాలి. మనీలాండ్ రింగ్ చట్టకింద ఈకేసును టేకప్ చేసిన ఈడీ కేసు నమోదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈడీ ఊరికే వచ్చి విచారణ చేస్తుందని అనుకోవడానికి వీలులేదు. దీని వెనక చంద్రబాబు నాయుడు ఉన్నారని వైసీపీ నేతలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నారు.

**ఈడీ తో పాటు...**

ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రాజ్ కసిరెడ్డి తో పాటు వైసీపీ పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితో పాటు మరికొందరిని ఈడీ నిందితులుగా చేర్చడంతో ఇది జగన్ ను కూడా ఇరికించడానికి ముందస్తు ట్రయల్ అని ఈ కేసు తెలిసిన వారు అంటున్నారు. అయితే జగన్ మానసికంగా సిద్ధమయినప్పటికీ కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ తో పాటు సీబీఐ కూడా ఈ కేసులో ఎంటర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. అదే జరిగితే జగన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థలు విచారించే అవకాశాలు కూడా లేకపోలేదని పలువురు న్యాయనిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడలో సక్సెస్ అయినట్లేనని రాజకీయంగా కూడా కామెంట్స్ వినపడుతున్నాయి.

# పాక్ దాడులను అప్పటికప్పుడే తిప్పికొట్టాం

భారత్‌లోని కీలక సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ గురువారం రాత్రి భారీ స్థాయిలో డ్రోన్ల దాడికి పాల్పడిందని భారత ప్రభుత్వం వెల్లడించింది. జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని సుమారు 36 ప్రాంతాలపై 300 నుంచి 400 డ్రోన్లను ప్రయోగించిందని భారత సైన్యం తెలిపింది. ఈ దాడుల వెనుక భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచారాన్ని సేకరించడమే పాక్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొంది. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఈ సంచలన విషయాలను తెలిపారు.

గురువారం రాత్రి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగి, నియంత్రణ రేఖ వెంబడి ఉల్లంఘనలకు పాల్పడుతూ భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు ప్రారంభించిందని వారు వివరించారు. పాక్ వైపు నుంచి వచ్చిన అనేక డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని, ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారని వారు పేర్కొన్నారు. పంజాబ్ సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని, పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుందని తెలిపారు. దాడుల కోసం టర్కీకి చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' రకం డ్రోన్లను పాకిస్థాన్ ఉపయోగించినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందన్నారు.

**పౌర విమానాలను రక్షణ కవచాలుగా వాడుకుంది**

ఈ దాడుల సందర్భంగా పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా వాడుకుందని భారత రక్షణ శాఖ ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు ప్రారంభించినప్పటికీ, కరాచీ, లాహోర్ మధ్య పౌర విమాన సర్వీసులను నిలిపివేయలేదని వారు తెలిపారు. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన వస్తుందని తెలిసి కూడా, పౌర విమానాలను అడ్డుపెట్టుకోవడం ద్వారా పాకిస్థాన్ అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరించిందని అన్నారు.

ఇది భారత్-పాక్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో ప్రయాణించే విమానాలతో పాటు, పాకిస్థాన్‌లోని పౌర విమానాలకు కూడా సురక్షితం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రార్థనా మందిరాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోందని, ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు.

అంతర్జాతీయ విమానయాన నిబంధనలను, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని భారత వాయుసేన పూర్తి సంయమనంతో వ్యవహరించిందని కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు స్పష్టం చేశారు. పాకిస్థాన్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి కవ్వింపు చర్యలను భారత్ ఉపేక్షించబోదని వారు హెచ్చరించారు.

# శంషాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

- మొదటి పేజీ తరువాయి

విమానాశ్రయ అధికారులు, భద్రతా సిబ్బంది వెంటనే తనిఖీలు చేపట్టారు. బాంబు బెదిరింపు ఈ-మెయిల్ అందిన వెంటనే, శంషాబాద్ విమానాశ్రయ అధికారులు పోలీసులకు, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్)కు సమాచారం అందించారు. దీంతో పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమై, హుటాహుటిన రంగంలోకి దిగారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందాలను రప్పించి విమానాశ్రయ ప్రాంగణమంతా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల రాకపోకలు, లగేజీ స్కానింగ్ పాయింట్లు, పార్కింగ్ ప్రదేశాలు

సహా కీలకమైన అన్ని ప్రాంతాల్లోనూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. అయితే, ఈ బెదిరింపు ఈ-మెయిల్ నిజమైనదా లేక కేవలం ఆకతాయిల చర్యా అనే కోణంలో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ-మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పంపారు? అనే వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతను ఇప్పటికే కట్టుదిట్టం చేశారు.

# భానుడి భగభగ... ప్రకాశం జిల్లాలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత

**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో కొన్ని జిల్లాల్లో భానుడు ప్రతాపం చూపిస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వర్షాలు కురుస్తున్నాయి. నేడు రాష్ట్రంలోని పలుచోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదవగా, కొన్ని ప్రాంతాల్లో వర్షం పాతం నమోదైంది. రేపు శనివారం కూడా ఇదే తరహా వాతావరణం కొనసాగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) కీలక సూచనలు జారీ చేసింది. ప్రకాశం జిల్లా దరిమడుగులో అత్యధికంగా 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, తిరుపతి జిల్లా గంగుడుపల్లెలో 41.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు ఏపీఎస్డీఎంఏ తెలిపింది. మరోవైపు, కొన్ని జిల్లాల్లో వాతావరణం చల్లబడింది. కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో అత్యధికంగా 63.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, అదే జిల్లా చొప్పెలలో 55 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆకస్మిక వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది.

**వాతావరణ సూచన**

రేపు శనివారం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల నుంచి 43.5 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ అంచనా వేసింది. మూడు మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 23 మండలాల్లో వడగాలుల ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిదని సూచించింది. అదే సమయంలో, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ పేర్కొంది. అల్లూరి సీతారామరాజు, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇతర జిల్లాల్లో కూడా చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

### 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

# హైకోర్టులో విచారణ వాయిదా

- మొదటి పేజీ తరువాయి

తదుపరి విచారణను వేసవి తర్వాతకు వాయిదా వేసింది. తనకు ఉన్న ప్రాణహాని దృష్ట్యా సీఆర్‌పీఎఫ్ లేదా ఎన్ఎస్‌జీలతో సెక్యూరిటీ కల్పించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని జగన్ అభ్యర్థించారు. తన నివాసం, కార్యాలయం వద్ద పటిష్టమైన భద్రతతో పాటు, జామర్లు, పూర్తిస్థాయిలో పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చాలని కోరారు. అయితే, కేంద్రం పట్టించుకోకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తనకు తగిన భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోర్టును విన్నవించారు.

తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, నోటీసు గానీ ఇవ్వకుండా తన భద్రతను భారీగా తగ్గించేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# చంద్రబాబు దీన్ని ముందుగానే గుర్తించారు

- మొదటి పేజీ తరువాయి

రాజకీయ శిక్షణా కార్యక్రమం మూడో రోజు విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటీ నాయకుడు లక్ష్మణ్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతలపూడి నియోజకవర్గ నేతలను ఉద్దేశించి పల్లా శ్రీనివాసరావు ప్రసంగించారు. రాజకీయాల్లోకి ప్రవేశించే వారు అధికారం కోసమో, ఆర్థిక ప్రయోజనాల కోసమో కాకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉండాలని పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రజాసేవనే పరమాత్మ సేవగా భావించే వారే ప్రజల మన్ననలు పొంది, రాజకీయాల్లో చిరస్థాయిగా నిలబడతారని ఆయన పేర్కొన్నారు. 'ప్రజలే దేవుళ్లు, ప్రజాస్వామ్యమే దేవాలయం' అనే నినాదంతో టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ఎన్టీఆర్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి వారి గౌరవాన్ని పెంచిన ఘనత టీడీపీదేనని వివరించారు.

ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ, చంద్రబాబు విజన్ 2020తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ విప్లవానికి నాంది పలికి, హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారని పల్లా కొనియాడారు. ఆయన ముందుచూపు వల్లే నేడు లక్షలాది మంది తెలుగు యువత ఐటీ రంగంలో ఉపాధి పొందుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కృత్రిమ మేధ (ఏఐ) కీలకం కానుందని, దీనిని కూడా చంద్రబాబు ముందుగానే గుర్తించి 'విజన్ ఏ 2047 స్వర్ణాంధ్ర' లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంపై పల్లా శ్రీనివాసరావు తీవ్ర విమర్శలు చేశారు. కొందరు నాయకులు అబద్ధాలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అన్ని విధాలా నష్టపరిచారని ఆరోపించారు. ప్రకృతి వనరులను దోచుకున్నారని, ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. అందుకే ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పారని, అయినా వారిలో మార్పు రావడం లేదని వ్యాఖ్యానించారు. ఆర్థిక నేరాలకు పాల్పడిన వారు చట్టం నుండి తప్పించుకోలేరని, చైనా వంటి దేశాల్లో ఆర్థిక నేరగాళ్లకు కఠిన శిక్షలు విధిస్తున్నారని, మన దేశంలో కూడా అలాంటి చర్యలు అవసరమని అభిప్రాయపడ్డారు. నాయకుడు ఫలాలతో నిండిన వృక్షంలా ఉంటూ, తన స్వార్థం కాకుండా ఇతరుల ఆకలి తీర్చాలని పల్లా హితవు పలికారు. ఓర్పు, సహనంతో పనిచేస్తే సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, చంద్రబాబు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం, భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం టీడీపీ శ్రేణులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను నైతికంగా తిప్పికొడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ, ప్రజారంజక పాలన అందించేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు.

# తెలుగు జవాన్ మురళి వీర మరణం

- మొదటి పేజీ తరువాయి

తీరు అందరినీ కలచివేస్తోంది. మళ్లీ తన కుమారుడిని చూడలేనంటూ ఇంటికి వస్తున్న బంధువులను పట్టుకుని విలపిస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. జవాన్ ఇతర కుటుంబ సభ్యులు కూడా కన్నీరుమున్నీరు అవుతున్నారు. దీంతో మురళీ నాయక్ స్వగ్రామం కల్లితండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా, మురళీ నాయక్ పార్థివ దేహం రేపు స్వగ్రామానికి చేరుకోనుందని సమాచారం.

### ప్రధాని మోడీ నివాసంలో కీలక భేటీ..

# త్రివిధ దళాధిపతులు హాజరు

- మొదటి పేజీ తరువాయి

భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా స్థలాలు, ఎయిర్ పోర్టులే లక్ష్యంగా మిసైళ్లు, డ్రోన్లతో ఎటాక్ చేసింది. వెంటనే అప్రమత్తమైన భారత సైన్యం.. పాక్ దాడులకు ఎక్కడికక్కడే తిప్పికొట్టింది. అదే సమయంలో పాక్ దాడులకు ధీటుగా కౌంటర్ ఎటాక్ చేసింది. పాక్ లోని పలు ప్రాంతాలపై డ్రోన్లతో దాడి చేసింది. ఇరు దేశాల మధ్య పరస్పర దాడులతో గురువారం (మే 8) రాత్రి బోర్డర్లో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో గురువారం రాత్రి జరిగిన పరిణామాలను త్రివిధ దళాల ఉన్నతాధికారులు ప్రధాని మోడీ క్షుణ్ణంగా వివరించారు.

# గుజరాత్‌లో బాణసంచా, డ్రోన్లపై వారం రోజుల నిషేధం



భారత్, పాకిస్థాన్‌ల మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో గుజరాత్ ప్రభుత్వం కీలక భద్రతా చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే అమల్లోకి వచ్చేలా వారం రోజుల పాటు డ్రోన్లు, బాణసంచా వినియోగంపై నిషేధం విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర హోంశాఖ మంత్రి హర్ష్ సంఘవి ప్రకటించారు. ప్రజల భద్రత, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం అనంతరం హర్ష్ సంఘవి ఈ వివరాలను ఎక్స్ వేదికగా వెల్లడించారు. "రాష్ట్రంలో జరిగే ఏ వేడుకల్లోనైనా బాణసంచా, డ్రోన్లపై ఈ నెల 15వ తేదీ వరకు నిషేధం విధిస్తున్నాం. దయచేసి ఈ మార్గదర్శకాలను పాటించి, ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నాం" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్‌తో సరిహద్దు పంచుకుంటున్న గుజరాత్, పంజాబ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు భద్రతను మరింత కట్టుదిట్టం చేశాయి. ఇందులో భాగంగానే గుజరాత్ ప్రభుత్వం తాజా ఆంక్షలను విధించింది.

# టర్కీకి చెందిన డ్రోన్లతో పాకిస్తాన్ దాడి: భారత్ ఎయిర్ పోర్టులను టార్గెట్ చేస్తోంది

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్?కు కౌంటర్?గా గురువారం (మే 8) రాత్రి పాక్ భారత్?పై దాడులకు పాల్పడటం, పాక్ దాడులకు భారత్ కౌంటర్ ఎటాక్ ఇచ్చిన వివరాలను కేంద్ర విదేశాంగ శాఖ శుక్రవారం (మే 9) మీడియాకు వెల్లడించింది. కల్నల్ సోఫియా, వింగ్ కమాండర్ వ్యోమికా, విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్రీ మీడియాకు బ్రీఫింగ్ చేశారు. గురువారం (మే 8) రాత్రి భారత పశ్చిమ సరిహద్దు ప్రాంతంపై పాక్ దాడులకు దిగింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులకు ప్రయత్నించింది. భారత్?లోని నాలుగు ఎయిర్ పోర్టులు లక్ష్యంగా పాకిస్థాన్ డ్రోన్లు ప్రయోగించింది. లేహ్ నుంచి సర్ క్రీక్ వరకు మొత్తం 36 చోట్ల దాడులకు పాల్పడింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో పాక్ దాడులను భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రయోగించిన డ్రోన్లను కూల్చివేశాం. ప్రస్తుతం ఆ డ్రోన్ల పరిశీలన జరుగుతోంది. అవి టర్కీకి చెందిన డ్రోన్లుగా గుర్తించాం. భటిండా సైనిక స్థావరంపై దాడికి ప్రయత్నం జరిగింది. కశ్మీర్ లోని తంగ్ధర్, యూరీలో పాక్ దాడులకు తెగబడింది. పాక్ దాడులకు కౌంటర్ భారత్ ప్రతి దాడులు చేసింది. భారత్ చేసిన కౌంటర్ ఎటాక్ లో పాక్ కు తీవ్ర నష్టం వాటిల్లింది. పౌరవిమానాలను కవచంగా ఉపయోగించుకుని పాక్ దాడులకు పాల్పడుతోంది. ఎల్వోసీ వెంబటి పాక్ పదే పదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోంది. బోర్డర్లో భారీ ఆర్టిలరీలతో పాక్ కాల్పులు జరుపుతోంది. పాక్ యుద్ధ విమానాలు పరిధి ధాటి భారత్ లోకి ప్రవేశించగా వాటిని కూల్చేశామని వెల్లడించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# తెలుగు ముద్దుబిడ్డ మురళి నాయక్ వీరమరణం

**పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో మన తెలుగు బిడ్డ మురళీ నాయక్ వీర మరణం**

**నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**

**తెలిపినఅనకాపల్లి ఎం.పీ డాక్టర్ సీఎం రమేష్**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 9:** ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో వీరోచితంగా పోరాడుతూ మన తెలుగు బిడ్డ సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన జవాను మురళీ నాయక్ వీర మరణం పొందడం పట్ల తీవ్ర రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం అని పేర్కొన్నారు.పాకిస్తాన్ తో యుద్ధంలో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు మన తెలుగు రాష్ట్రాల తరపున జేజేలు పలికారు.మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్ధిస్తు వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా మురళీ నాయక్ కుటుంబాన్ని ఆదుకుంటుంది అని తెలియజేసారు.

# అంధకారంలో "అధికార"పనులు





**ప్రజల సొమ్ము గోడ పాలు**

**అంచనాలకు మించి అధిక ఖర్చు**

**అధికారుల వైఫల్యమా !**

**చీకటిలో రక్షణ లేని రక్షణగోడ**

**పనులు,అదమరిస్తే అంతే సంగతులు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 9:** తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2 పరిధి 12 వ వార్డు బీసీ కాలనీ గణబాబు నగర్ కొండపై నిర్మిస్తున్న రిటైరింగ్ వాల్ పనులలో"ప్రజాధనం అంచనాలకు మించి ఖర్చు చేస్తున్నారని,సుమారు 70 లక్షల రూపాయలు రక్షణ గోడ నిర్మాణానికి కేటాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకెళ్తే 12వ వార్డు బీసీ కాలనీ గణబాబునగర్ కొండపై నిర్మిస్తున్న రక్షణ గోడ నిర్మాణతో ఎవరికి లాభం! రక్షణ గోడకు ఆనుకుని ఉన్న నిర్మాణాలు ఎన్ని !.70 లక్షల రూపాయలు ప్రజాధనం రక్షణ గోడ నిర్మాణానికి అవసరమా అన్నది లక్షల ప్రశ్న! రాత్రి సమయంలో జరుగుతున్న నిర్మాణ పనులు పనిచేస్తున్న వారికి ఎంతవరకు రక్షణ ఇస్తాయి.చీకటిలో కొండపై ఏదైనా జరగరాని సంఘటన జరిగినా దానికి ఎవరు బాధ్యులు! దానికి ఉదాహరనే మొన్న జరిగిన సింహాచలం దేవస్థానం గోడకూలిన ప్రమాద మృతుల ఘటన.ఈ చీకటి నిర్మాణాలపై పూర్తి వివరాలతో మీ ముందుకు త్వరలో.







## పిసిరిమామిడి ఆయా పోస్ట్ నియమాకం అవకతవకలు

# ప్రజా వేదికలో సబ్ కలెక్టర్ ఫిర్యాదు

**చింతపల్లి పెన్ పవర్ మే 9 :-** చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పిసిరి మామిడి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త అంగన్వాడి ఆయా మినీ అంగన్వాడీ కార్యకర్త పోస్టు కాళీ భర్తీ విషయంపై అవకతవకాలు జరగాయని వంతల అప్పలమ్మ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. దీంతో సబ్ కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులకు పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అప్పలమ్మ విలేకరులతో మాట్లాడుతూ చింతపల్లి ఐసిడిఎస్ పిఓ సూపర్వైజర్ మా దగ్గర ఉన్న సర్టిఫికెట్లనుపరిశీలించకుండానే పదవ తరగతి వర్జినల్ సర్టిఫికెట్ లేదని అంగీకార పత్రం ఇచ్చారని ఆరోజు మా సర్టిఫికెట్లను తీసుకెల్లినప్పటికీ సర్టిఫికెట్లు ఏమి తీసుకోకుండా చూడకుండా లేవని చెప్పడం ఎంతవరకు సమంజసంమని, అంగీకార పత్రం కూడా మా ఇంటి వద్దకు తీసుకొచ్చి అధికారులు ఇచ్చారని దీంతో మేము కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో మరల మీరు అప్లై చేసుకోవాలని చెప్పి ఇంటర్వ్యూ కాల్ లెటర్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనాప్పటికీ పిసిరి మామిడి ఆయా పోస్టు నియామకంలో అవకతవకలు జరిగింది కాబట్టి మరల ఇంటర్వ్యూ నిర్వహించి ఎవరు అర్హులో వారికి ఆ పోస్టు ఇవ్వాలని వారు విలేకరుల ముందు బోరున విలపించారు. అలాగే ఈ అవకతవకలకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఐసిడిఎస్ అధికారులు మాట్లాడుతు పిసిరి మామిడి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త



అంగన్వాడీ ఆయా పోస్ట్ నియామక అవకతవకలపై ఎంక్వయిరీ చేసి సరి చేస్తామన్నారని తెలిపారు

## గాలీ బీభత్సానికి ఆస్తి నష్టం జరిగిన కుటుంబానికి పరామర్శ





- **అధికారులు వెంటనే స్పందించాలి.**
- **కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలి.**
- **వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు. సర్పంచ్ వంతాల గంగాధర్.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 09.** మండలంలో గల మాకవారం పంచాయితి, అరబీరు గ్రామంలో గురువారం సాయంత్రం తీవ్ర గాలి, వాన బీభత్సానికి అరబీరు చందు, అరబీరు నాగేశ్వరరావు అనువారి నాలుగు కిరాణా షాపుల రేకులు మొత్తం గాలికి ఎగిరి ధ్వంసమయ్యాయి. దీంతో వర్షపు నీరు షాపులో చేరి దుకాణాల్లో ఉన్న సామగ్రి మొత్తం తడిచి ముద్దయ్యాయి. దీంతో సుమారు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగాయని పత్రికలో ప్రచురితమైన కథనాలను తెలుసుకొని శుక్రవారం వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, పంచాయతీ సర్పంచ్ వంతాల గంగాధర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంఘటనలో రెండు లక్షలకు పైగా భారీ మొత్తంలో ఆస్తి నష్టం జరిగినప్పటికీ ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇరు కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల భారీ ఆస్తి నష్టపోయి, నిరాశ్రయులైన కుటుంబాలను నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోలపుట్టు సర్పంచ్ దొర నీలకంఠం, వార్డ్ మెంబర్ కొటియా ప్రహ్లాద్, వైసిపి నేతలు ముఖి రాంప్రసాద్, బజ్జంగి భగత్ రాం, బురిడీ శ్యామ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణులు ప్రసవం పొందండి

**స్త్రీ వైద్యనిపుణులు వాసవి**

**చింతపల్లి పెన్ పవర్ మే 9:-** ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు విధిగా ప్రసవం పొందాలని స్త్రీవైద్యనిపుణులు డాక్టర్ ఎస్.వాసవి అన్నారు. శుక్రవా రం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 190మంది గర్భిణులకు స్త్రీ వైద్యనిపుణులు వైద్యపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్లు చేశారు. ఈసందర్భంగా స్త్రీ వైద్యనిపుణురాలు మాట్లాడుతూ గర్భిణులు తొమ్మిది నెలల్లో ఒక్కసారైన స్కానింగ్ చేయించుకోవా లన్నారు. స్కానింగ్ చేయించుకోవడం వల్ల ప్రమాదకరమైన ప్రసవాలను ముందుగాగుర్తించవచ్చునన్నా రు. గర్భిణులు క్రమంగా ఆరోగ్యతనిఖీలుచేయించుకుంటూపోషకాహారంతీసుకోవాలన్నారు.

పురిటి నొప్పులు ప్రారంభమైన తరువాత ఆస్పత్రికి తరలించడం కంటే గర్భిణులు ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా చింతపల్లి గర్భిణుల వసతి గృహంలో చేరాలన్నారు. గర్భిణులకు వసతి గృహంలో పూర్తి స్థాయిలు సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గర్భిణులు, సహాయకులకు భోజన సదుపా యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి గర్భిణీ వసతి గృహం సేవలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. గృహాల్లో ప్రసవం పొందడం తల్లిబిడ్డ ఆరోగ్యానికి సురక్షితం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక పాల్గొన్నారు.

# త్రివిధ దళాల వీరోచిత పోరాటానికి సెల్యూట్.

- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం మే 9.పెన్ పవర్.** దేశం కోసం వీరోచితంగా పోరాటం చేస్తున్న త్రివిధ దళాలకు కురుపాం నియోజకవర్గ ప్రజల తరఫున సెల్యూట్ చేస్తున్నామని ప్రభుత్వ విప్.కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. దేశానికి ఆపద వస్తే మేమున్నామంటూ రక్షణ కల్పిస్తున్న ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాలకు పాదాభివందనం. చేస్తున్నామని ఆమె అన్నారు.క్లిష్ట పరిస్థితులలో ధైర్య సహసాలకు శత్రువులకు దీటుగా ఎదురు నిలబడి సమాధానమిస్తున్న సైనికులకు దేశ ప్రజలు మద్దతుగా నిలవాలని. పిలుపునిస్తూ, ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త.కద్రక మల్లేశ్వరరావు, నాయకులు మరడాన తవిటి నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణపై పెదవలసలో ప్రత్యేక దృష్టి



అల్లూరుజిల్లా మలేరియా అధికారి ఎం.తులసి ఆకస్మికంగా పర్యటన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 9:**అల్లూరుజిల్లా మలేరియా అధికారి ఎం.తులసి గూడెం కొత్త వీధి మండలం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. వివిధ గ్రామాల నుండి జ్వరంతో ఆసుపత్రికి వచ్చే రోగుల పరిస్థితి, వారికి అందుతున్న వైద్యసేవలపై ఆమె సమగ్రంగా సమీక్షించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదవుతున్న మలేరియా కేసులు,రోగుల ఆరోగ్య పరిస్థితులు, గ్రామాల్లో జరుగుతున్న దోమల నివారణ కార్యక్రమాలపై ఆమె వివరంగా విచారణ చేపట్టారు. ఇంటి లోపల, బయట 100% స్ప్రే చేయడం ద్వారా మలేరియా వ్యాప్తిని నిరోధించవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆశ కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరించాలని సూచించారు.ఆసుపత్రిలో ల్యాబ్ సేవలను ఆమె పరిశీలించగా, సకాలంలో రక్త పూతలు పంపడం వల్ల త్వరగా వ్యాధిని గుర్తించి చికిత్స చేయవచ్చని వివరించారు.తర్వాత ఆమె పెదవలస గ్రామంలో జరుగుతున్న 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవడం వల్ల దోమల లార్వాలపై నియంత్రణ సాధించవచ్చని, తద్వారా మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు.సిబ్బంది స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శించి జ్వరం లక్షణాలు గల వారికి వెంటనే చికిత్స అందించాలని ఆమె ఆదేశించారు.అలాగే ఇంటింటి పిన్‌పాయింట్ సందర్శన తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. కోమలి, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ కన్నబాబు, నీలకంఠం, శ్రావణి (ఎంఎటిఎస్) తదితరులు పాల్గొన్నారు.

# 78 వార్డు తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ నియామకం



**గాజువాక పెన్ పవర్,మే09:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాసరావు , రాష్ట్ర పార్టీ పరిశీలకులు ఎం వి ఎస్ చౌదరి ఆధ్వర్యంలో ఉక్కు నగరం 78 వార్డు నూతన కమిటీ ఎన్నుకున్నారు .క్లస్టర్ ఇంచార్జిగా అడుసుమిల్లి దీప్తి ,వార్డు ప్రెసిడెంట్ గా కొల్లి శివ నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీగా ఆరుగుల మణికుమార్, వైస్ ప్రెసిడెంట్ గా ఎం వి రవివర్మ ట్రెజరర్ గా కే త్రిమూర్తులు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వై వెంకటేశ్వరరావు కే ఉమా వై నాగేశ్వరరావు సెక్రటరీగా మ్ వి రమణ పి అరుణ వై .గిరి యూనిట్ ఇన్చార్జెస్గా ఎం శ్రీనివాసరావు జి ఈశ్వరరావు బూత్ ఇంచార్జెలు గా జి చింతయ్య సిహెచ్ శ్రీనివాస్ రావు మండవ రఘు ప్రసాదు ఎం రాము వి ప్రదీప్ కుమార్ ఎన్ ఎస్ భరణి ఎన్ భార్గవి ని ఎన్నుకున్నారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 617వ అన్నమయ్య జయంతి ఉత్సవాలు



**గాజువాక పెన్ పవర్,మే09:**జీవీఎంసీ 65వ వార్డు బానోజీ తోట వాంబే కాలనీలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పొన్నాడ వెంకట కామేశ్వరమ్మ శ్రీ అన్నమయ్య వెల్ఫేర్ సొసైటీ వారి సౌజన్యంతో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వం వాగ్గేయ కారుడు తాళ్లపాక అన్నమాచార్యులు 617 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిజెపి నాయకురాలు డాక్టర్ సుహాసిని ఆనంద్, అన్నమయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పి. శ్రీనివాసరావు విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నందకాంశ సంభూతుడుగా క్రీస్తు సగం 15వ శతాబ్దంలో జన్మించిన మహా భక్తులు తాళ్లపాక అన్నమాచార్యులు వైష్ణవ తత్వాన్ని ప్రస్తావిస్తూ 32 వేల పద్యాలలో హరి కీర్తన ఆచార్యుడాని కీర్తి గడించిన మహానుభావుడు అని ఆంధ్ర వ్మాయ చరిత్రలో పల్లవి, చరణాలతో పద రచన కితాడు మార్గదర్శకుడై పద కవితా పితామహుడు అని కీర్తికెక్కాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు జనసేన ప్రధాన కార్యదర్శి లంకలత, పెంటకోట నాగేశ్వరరావు, పెంటకోట రాజు,కోవిరి సత్యారావు జానకి, నాగమణి, హిమజ, చిట్టెమ్మ శ్రీలక్ష్మి మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

- సూపర్వైజర్ రజని దుర్గ



**వంగర. పెన్ పవర్ మే 9:** ప్రతిపంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో 11 సంవత్సరముల నుండి 18 సంవత్సరాల పిల్లలకు. కిషోరి వికాస వేసవి సెలవులు కార్యక్రమాన్ని తలగాం. అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం రాజాం. ప్రాజెక్ట్ వంగర సెక్టార్ సూపర్వైజర్ రజనీ దుర్గ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలు తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ఈమె కిషోర్ బాలికల ను ఉద్దేశించి మాట్లాడుతూ రుతుక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు సైబర్ నేరాలకు మోసపోవద్దని విద్య ప్రాధాన్యత

అలాగే కిషోర్ బాలికలు బాల్య వివాహాలు చేసుకోకూడదని బాల్య విగ్రహాలు చేసుకున్నందువల్ల ఎన్నో అనర్ధాలకి గురవుతామని మీ స్నేహితులు ఎవరైనా బాల్య వివాహాలు చేసుకున్నట్లు అయినా అటువంటి వారికి ప్రోత్సహించకూడదని బాల్యవాలు జరిగినట్లయినా 1098నెంబర్ కి కాల్ చేసినట్లయినా బాల్య వివాహాలు చేసుకున్న వారిపై చర్యలు తీసుకుంటారని . కిషోర్ బాలికలు పోషక ఆహారాలు కలిగినటువంటి ఆహారాన్ని తీసుకోవాలని ఆమె అన్నారు. ఈమే తో పాటు ఎమ్మెస్ కే పుణ్యవతి. లలిత . విజయలక్ష్మి.అలాగే మండలంలో మద్దువలస. వంగర. సంగాం. వాణిఅగ్రహారం . మగ్గురు. శివ్వాం వన్. టు. నీలాయివలస. రుషింగిఅలాగే

మండలంలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని ఆయా అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు నిర్వహించారు.

# మే నెలాఖరు నాటికి గృహ లక్ష్యాలు పూర్తి కావాలి...

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, మే 9 :** మే నెలాఖరు నాటికి గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి కావాలని ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక స్పష్టం చేశారు. వివిధ శాఖల పనుల ప్రగతిని శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇన్ ఛార్జ్ జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్యాల మేరకు గృహ నిర్మాణం పూర్తి కావాలన్నారు. గృహ నిర్మాణ దశలు త్వరగా మారుటకు సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అదనపు ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారుల గృహాల్లోను అనుకున్నంత వేగవంతంగా పనులు జరగడం లేదని, వాటి పట్ల శ్రద్ధ వహించాలని ఆమె అన్నారు. జన్ మాన్ పథకంలో ఇంకా 3098 గృహాలు ప్రారంభం కావలసి ఉండటాన్ని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయని, ఉపాధి హామీ పథకం కింద పంట గుంతలు తవ్వడం పట్ల దృష్టి సారించాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో 11450 పంట గుంతలు (ఫారం పాండ్ లు) తవ్వాలని లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, ఇప్పటికే 9087 మంజూరు చేయగా, 2900 పూర్తి అయ్యాయని తెలిపారు. వేతన శ్రామికుల్లో 15 నుండి 20 శాతం మందిని పంట గుంతల తవ్వకాలకు మళ్లించాలని ఆమె సూచించారు. వేతన శ్రామికులకు కనీసం సరాసరి వేతనంగా రూ. 270 నుండి 290 వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి మండలంలో కనీసం ఐదు చెరువులను అమృత్ సరోవర్ చెరువులుగా మలచుటకు గుర్తించాలని ఆమె ఆదేశించారు. ఉపాధి హామీ కింద 4500 ఎకరాల్లో ఉద్యాన పంటలు వేయుటకు లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు 2146 ఎకరాలు గుర్తించడం జరిగిందని, మిగిలిన భూమిని వెంటనే గుర్తించాలని ఆమె ఆదేశించారు. వాటికి అంచనాలు తయారు చేయాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ సంస్థ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు



డైరెక్టర్ డా. పి ధర్మ చంద్రా రెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె రామ చంద్ర రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సాక్షి ఎడిటర్ ధనంజయ రెడ్డి పై దాడి సరైనది కాదు..

: తాహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన కురుపాం ఎంపీపీ పద్మావతి, వై.ఎస్.ఆర్.సిపి నాయకులు..



**కురుపాం, పెన్ పవర్, మే-09,**ప్రజా సమస్యలను ఎత్తిచూపే పత్రికలు ప్రతినిధులపై పోలీసులు ఆత్మస్థైర్యం దెబ్బతినేలా దాడులు చేయడం సమంజసం కాదని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. శుక్రవారం తహిసిల్దార్ ఎం. రవణమ్మకు పాత్రికేయులకు రక్షణ కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడలో సాక్షి ఎడిటర్ ఆర్. ధనుజయ రెడ్డి నివాసంలోకి నగర పోలీస్ అధికారులు దౌర్జన్యంగా చొరబడి భయానక వాతావరణం కలిగించి, ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా వ్యవహారించరని ప్రజా సమస్యలను ఎత్తి చూపే పత్రికలు, ప్రతినిధులు పై ఇలాంటి దాడులు అమానుసం ఇలాంటి దాడులు భవిష్యత్లో జరుగకుండా, పత్రికల ప్రతినిధులకు రక్షణ కల్పించాలని కోరుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైనార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ నూరుల్లా,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు ఆహ్వానం - జనసేన నేత గొర్లె వీర వెంకట్

**గూడెం కొత్తవీధి, మే 9:** ఎంతోమంది ఎదురుచూస్తున్న రేషన్ కార్డులో మార్పు చేర్పులను చేసుకోవడానికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. ఈ రేషన్ కార్డు మార్పులు చేసుకునే అవకాశం లేక అనేకమంది ప్రభుత్వం నుంచి పొందే సంక్షేమ పథకాలు కోల్పోయారు ఈ అవకాశంతో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పెన్షన్లు పొందే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం రేషన్ కార్డుల కు సంబంధించి ఏడు రకాల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విషయాన్ని అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ వెల్లడించారు.రేషన్ కార్డు పొందాలని ఆశించే వారు లేదా మార్పులు చేయదలచిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అందుబాటులో ఉన్న సేవలు:1. కొత్త రేషన్ కార్డు లకు దరఖాస్తు,2. కుటుంబ సభ్యుని జతచేయడం,3. రేషన్ కార్డు విడగొట్టడం,4. సభ్యుని తొలగింపు,5. రేషన్ కార్డు విరమణ,6. చిరునామా మార్పు,7.తప్పుగా జతచేసిన ఆధార్ సీడింగ్ సవరణ వంటి సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు.ఈ సేవలు సదరు శాఖల డేటాబేస్‌లతో అనుసంధానంగా, ప్రమాణిత విధానాల ప్రకారం అమలులోకి వచ్చాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని అవసరమైన సేవలు పొందాలని ఆయన సూచించారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం.

ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం. మే 9.పెన్ పవర్.**ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని. ప్రభుత్వ విప్.కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం నాడు క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది.ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే ఆ సమస్యలను పరిశీలించి.సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆమె ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని మాట ఇస్తున్నానని. ఎమ్మెల్యే ప్రజలతో అన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు. మరడాన తవిటినాయుడు, రామారావు, చిన్న, సుబ్బలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# ప్రశ్నిస్తే...గొంతు నొక్కేస్తారా...?

:సాక్షి ఎడిటర్ పై కక్ష సాధింపు సరి కాదు..



**కురుపాం ,పెన్ పవర్, మే-09:**సాక్షి ఎడిటర్ ఆర్.ధనుజయ రెడ్డి ఇంటి పై గురువారం పోలీసులు చేసిన అమానుస దాడి,ఎడిటర్ పట్ల దురుసు ప్రవర్తన ను నిరసిస్తూ శుక్రవారం కురుపాం నియోజవర్గ జర్నలిస్టులు కురుపాం తహిసిల్దార్ కార్యాలయం వద్ద తహిసిల్దార్ ఎం . రవణమ్మకు వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ పత్రికలు మీడియా ప్రతినిధుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే తీరును పోలీసులు విడనాడేలా ఉండాలి తప్ప పాత్రికేయులు పై దాడులు చేయడం సమంజసం కాదని అన్నారు. తప్పులు ఎత్తి చూపి, ప్రశ్నిస్తే సాక్షి ఎడిటర్ ధనంజయ రెడ్డి పై దాడులు చేయటం సరైనది కాదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పెంటయ్య,ఎం. రంగనాథ్, మౌళి, ప్రసాద్,జి.డిల్లీశ్వరరావు, సురేష్, పృధ్వి, సంతు, అనిల్, మణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాల వేదికపై ఏడు రకాల రేషన్ కార్డు సేవలు పునః ప్రారంభం

దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ,



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 9:** గ్రామ సచివాలయాలలో రేషన్ కార్డులకు సంబంధించి నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ పునః ప్రారంభం అయ్యిందని రేషన్ కార్డులు లేని వాళ్ళు సచివాలయాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సచివాలయాలలో రేషన్ కార్డులలో సభ్యుల తొలగింపు, కొత్తవారిని యాడ్ చేయటం, ఆధార్ సీడింగ్ సవరణ వంటి సేవలు అందించటం జరుగుతుందని కావున రేషన్ కార్డు లేనివారు, రేషన్ కార్డులో తప్పులు ఉంటే సవరించాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే సచివాలయాలలో డిజిటల్ అసిస్టెంట్లు ఇతర సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తుదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సహకరించాలని సూచించారు.

# దబ్బగెడ్డ - డి.శిర్లాం రోడ్డుకు మోక్షమెప్పుడు...?

- మూడేళ్లు అవుతున్నా రోడ్డుకు నోచుకోని ప్రజలు
- అదే కోవలో కొత్తవలస - డి.శిర్లాం రోడ్డు
- వైసీపీ, కూటమి నేతల హామీలు గాలికి
- వర్షాకాలం రాకముందే లవరకండి గ్రామ సమీపంలో కల్వర్టు నిర్మించి రోడ్డు ఎత్తు చేయాలి..
- రోడ్డు నిర్మాణం పూర్తయితే జిల్లా కేంద్రానికి చేరువు కానున్న దూరం
- మక్కువ మండలంలో రహదారులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, మే –** పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు నియోజకవర్గం మక్కువ మండలంలోని దబ్బగెడ్డ – డి.శిర్లాం, కొత్తవలస – డి.శిర్లాం గ్రామాల రహదారుల నిర్మాణానికి మోక్షం ఎప్పుడని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, ఆ పార్టీ ఓ బి సి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు సాలూరు నియోజకవర్గం లోని, మక్కువ మండలం లో రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గోతులు ఏర్పడిన దబ్బగెడ్డ – డి.శిర్లాం రహదారిలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం వస్తే ఈ రహదారిలో ప్రయాణాలు కష్ట సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా లోవర కండి గ్రామ సమీపంలో నీటి ప్రవాహం అధికమే రోడ్డులో రాకపోకలు దాదాపు నిలిచిపోతాయన్నారు. తక్షణమే అక్కడ కల్వర్టు కట్టి రోడ్డు ఎత్తు చేసి వర్షా కాలానికి ముందే తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. మూడేళ్లు పూర్తి చేసుకున్న రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు. ఈ రోడ్డు నిర్మాణం విషయంలో వైసిపి, కూటమి పాలకులు విఫలమయ్యారన్నారు. వారిచ్చిన ఎన్నికల హామీలు గాలిలో కలిసాయన్నారు. ఈ రోడ్డు నిర్మాణం



పూర్తయితే శంబర, మామిడిపల్లి, తోణం, కురుకుట్టి, చెముడు తదితర గ్రామాలకు షార్ట్ కట్ రహదారి ఏర్పడి జిల్లా కేంద్రం దగ్గర అవుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రయాస పడకుండా జిల్లా కేంద్రానికి తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో చేరుకోవచ్చన్నారు. తక్షణమే రోడ్డు నిర్మాణానికి నియోజకవర్గానికి చెందిన మంత్రి చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ గేదెల కోటి నాయుడు ( వెంకట రమేష్ ) ను కలిసి రోడ్డు స్థితిగతులపై చర్చించారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే తమ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. రోడ్డు నిర్మాణం కోసం అందరూ సహకరించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తవలస – డి.శిర్లాం రోడ్డును పరిశీలించారు. ఆ రోడ్డు పరిస్థితి కూడా అంతే అన్నారు. కోట్లాది రూపాయలకు కాంట్రాక్టర్ కు కాంట్రాక్టు ఇచ్చి, సకాలంలో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోతే కాంట్రాక్టర్ పై సంబంధిత పాలకులు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వర్షాకాలానికి ముందే ఆయా రోడ్డులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తమ



నియోజకవర్గంలోని రోడ్డు నిర్మాణానికి గిరిజన శాఖ మంత్రి చొరవ చూపాలని కోరారు.

## ముంచంగిపుట్టు ఏకలవ్య ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన

- ఒక కోటి 50 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కేటాయించిన ప్రభుత్వం.
- 1500 మీటర్లు ప్రహరీ గోడ నిర్మాణానికి శ్రీకారం.
- జోలపుట్టు పంచాయితీ సర్పంచ్ దొర నీలకంఠం.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 09.** మండలంలో గల జోలపుట్టు పంచాయితీ, లబ్బూరు గ్రామ సమీపంలో నూతనముగా నిర్మితమైన ఏకలవ్య పాఠశాలకు సంబంధించి ప్రహరి గోడ నిర్మాణానికి శుక్రవారం పంచాయితీ సర్పంచ్ దొర నీలకంఠం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. నూతనముగా నిర్మాణమైన ఏకలవ్య పాఠశాల భవనాల సరిహద్దులో ప్రహరీ గోడ నిర్మించుటకు ఒక కోటి 50 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ప్రభుత్వం కేటాయించిందన్నారు. సుమారు 1500 మీటర్ల ప్రహరి నిర్మాణానికి పనులు ప్రారంభించామన్నారు. మూడు నెలలలోపు ప్రహరీ గోడ నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేటట్లు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రహరీ నిర్మాణంలో నాణ్యత పాటించాలని సదరు కాంట్రాక్టర్ ను సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ దిలీప్, వైసిపి నేత భజ్జంగి భగత్రామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ లో 40 ప్రోస్ ఘన విజయం.





- యూనిటీ కప్ చింతపల్లి సీజన్-3 టోర్నీ
- మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా తేజ
- బీజేపీ నేత శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం.

**చింతపల్లి పెన్ పవర్ మే 9:–** చింతపల్లి డిగ్రీ కళాశాల మైదానంలో జరుగుతున్న అంతర్రాష్ట్ర క్రికెట్ క్రీడా పండుగ యూనిటీ కప్ చింతపల్లి సీజన్–3 టోర్నమెంట్‌లో శుక్రవారం నిర్వహించిన మ్యాచ్‌లు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. వీటిలో 40 ప్రోస్ జట్టు మరియు బంధ వీధి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఆద్యంతం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసింది. పొట్టి ఫార్మాట్‌లో నిర్వహించిన ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బంధ వీధి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 73 పరుగులు చేసింది. ప్రారంభంలో నెమ్మదిగా సాగిన వారి ఇన్నింగ్స్‌కి మధ్య ఓవర్లలో కొంత జోష్ వచ్చినా, 40 ప్రోస్ బౌలర్ల కట్టుదిట్టమైన ప్రదర్శన కారణంగా భారీ స్కోరు చేయలేకపోయారు. అనంతరం లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన 40 ప్రోస్ జట్టు ప్రారంభంలో కొంత ఒత్తిడికి గురై మూడు వికెట్లు నష్టపోయినా, నాలుగో ఓవర్లో నుంచి ఆ జట్టు అందుకుని ధాటిగా ఆడింది. ముఖ్యంగా యువ ఆటగాడు తేజ చురుకైన బౌలింగ్ ప్రదర్శనతో నాలుగు కీలక వికెట్లు తీసి ప్రత్యర్థులను కట్టడి చేయడమే కాకుండా, బ్యాటింగ్‌లోనూ చురుగ్గా వ్యవహరించాడు. ఈ ప్రతిభకు ఫలితంగా అతడికి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ పురస్కారం లభించింది. బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుల శ్రీనివాసరావు చేతుల మీదుగా తేజకుప్రత్యేకంగారూపొందించిన శీల్డును అందజేసారు. 40 ప్రోస్ జట్టు కెప్టెన్ చల్లంగి నరేష్ నేతృత్వంలో బలమైన ప్రదర్శన కనబరిచిన ఈ విజయం, టోర్నీలో వారికి మరింతమన్ననతీసుకువచ్చింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా యువ క్రీడాకారులకు వేదికలుగా నిలుస్తుండటంతో, వారు తమ ప్రతిభను చాటుకునే అవకాశాలు పొందుతున్నారు. అలాగే, స్థానిక క్రీడాభిమానులకు నిత్యం ఉత్సాహభరితమైన వినోదాన్ని అందిస్తోంది. టోర్నమెంట్ నిర్వాహకులు దొండ చినబాబు, వజ్రపు లోకేష్, తరుణ్, బిజెపి అల్లూరి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు గొర్లె సోమేశ్ తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి.

- మార్పులు, చేర్పులకు కూడా అవకాశం
- డిజిటల్ అసిస్టెంట్ కిల్లో రమేష్.

**చింతపల్లి పెన్ పవర్ మే 09 :** చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయితీ1 సచివాలయంలో కొత్త రేషన్ కార్డులసర్వీసులుముమ్మరంగాజరుగుతున్నాయని, కొత్తపాలెం సచివాలయం 1 డిజిటల్ అసిస్టెంట్ కిల్లో రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,బియ్యం (రేషన్)కార్డుకోసంఎదురుచూస్తున్న వారికి తీపికబురు అన్నారు. కొత్త కార్డుల మంజూరుతో పాటు ఉన్న కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూటమి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. ఇప్పటివరకూ కార్డులేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే కార్డులో సభ్యుల చేరిక, కార్డు విభజన, కార్డు నుంచి కుటుంబ సభ్యుల పేర్లు తొలగింపు, చిరునామా మార్పు, ఆధార్ నంబరుతో అనుసంధానంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చిందన్నారు. కార్డులో మార్పులు, చేర్పులకు సంబంధించి బుధవారం నుంచే ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందనీ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇదిలావుండగా రేషన్ కార్డుల్లో మార్పులకు కూడా ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఉదాహరణకు ఒక ఇంట్లో యజమాని తన కుమారుడికి వివాహం చేసిన తరువాత కోడలి



పేరును కార్డులో చేర్చాలి. అలాగే కుమార్తె పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్లిపోతే కార్డు నుంచి పేరు తొలగించాలి. ఇంకా కొడుకు, కోడలు కొత్తకాపురం పెట్టుకుంటే వారికి వేరుగా కార్డు కావాలి. ఇటువంటి వారంతా మార్పు కోసం చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ, జనసేన పార్టీ, నాయకుడు మఠం శ్రీనివాస్, టిడిపి పార్టీ చింతపల్లి మండల, యువత అధ్యక్షుడు వంజరి గణపతి నాయుడు, చిన్నారావు, గోపినాయక హరిబాబు, గోపినాయక సూరిబాబు, పల్టాసింగి అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఈరోజు పిసా చట్టం పై అవగాహన సదస్సు

**వినియోగదారుల మండలి అధ్యక్షుడు పనసల చిట్టిబాబు**

**చింతపల్లి పెన్ పవర్ మే 9 :–** చింతపల్లి వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో పీసా చట్టంపై ప్రత్యేక అవగాహన సదస్సు ఈరోజు శనివారం ఉదయం 10 గంటలకు చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాసమత చీప్ కోఆర్డినేటర్ సతీష్ హాజరు కానున్నారు పిసా చట్టం పై ప్రసంగించనున్నారు వినియోగదారుల హక్కులు బాధ్యతలు సేవలు న్యాయ పరిరక్షణ తదితర అంశాలు పై ఆయన అవగాహన కల్పించమన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం స్వయం పరిపాలన కోసం పీసా చట్టం రూపొందిందని అని నేటికీ అనేక గిరిజనులు ఈ చట్టంపై సరైన అవగాహన లేదని అన్నారు ఈ సందర్భంగా చింతపల్లి మండలం జీకే మండలం వినియోగదారులు ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వినియోగదారుల మండలి ప్రెసిడెంట్ చిట్టిబాబు తెలిపారు



## సాక్షి పత్రిక ఎడిటర్ ఇంట్లో అకారణంగా పోలీసులు సోదాలను ఖండిస్తున్నాం.

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి, పత్రిక స్వేఛ్ఛను కాపాడాలి.
- ముంచంగిపుట్టు మండల పాత్రికేయులు.






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 09.** సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు సోదాలు నిర్వహించడంపై అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలు ధరించుకొని నిరసన వ్యక్తం చేశారు. పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో అకారణంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు సోదాలు చేయడం పత్రిక స్వేచ్ఛను హరించడమే అన్నారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా శ్రేయస్సు కై నిరంతరం పాటుపడుతున్న పాత్రికేయుల ఇండ్లలో పోలీసులు దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని, ఇదీ పత్రిక స్వేచ్ఛను హరించడమే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్రిక స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, పత్రిక స్వేచ్ఛను భంగం కలిగించే ఇటువంటి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్ గృహాలపై పోలీసుల సోదాలను ఖండిస్తూ మండల తహసిల్దార్ నరసమ్మకు వినతి పత్రాన్ని పాత్రికేయుల బృందం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఆర్ భూషణం, ఎస్ సురేష్, కే దుర్గారావు, కే మోహన్, పి వెంకటరమణ, బి శ్రీనివాస్, కె ఈశ్వర్, కె అనిల్, కె రాంబాబు, కె పులి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ కార్యాలయం సాక్షిగా ప్రధాన పంట కాలవలోకి వ్యర్థాలు...

పైపులు ద్వారా సెప్టిక్ ట్యాంక్ వాటర్ వదిలేస్తున్నారు...

**స్టాఫ్ రిపోర్టర్ , పెన్ పవర్ , అమలాపురం, మే 9 :** అమలాపురం ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ కార్యాలయం సాక్షిగా ప్రధాన పంట కాలువలోకి వ్యర్థాలు వదిలేస్తున్నారు. బరితెగించి మరీ పైప్ లైన్ల ద్వారా కాలువలోకి సెప్టిక్ ట్యాంక్స్ వాటర్ వదిలేస్తున్నారు. ఈ ఫోటో చూస్తే ఆ దృశ్యాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ఈ ప్రధాన పంట కాలువకు ఆనుకుని ఆర్డీవో, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఒంటి ప్రధాన జిల్లా, డివిజన్ స్థాయి కార్యాలయాలు ఉన్నాయి. అయినప్పటికీ కాలువలోకి వదిలేస్తున్న వ్యర్థాలపై



ఇరిగేషన్ అధికారులకు కనీసం దిశ నిర్దేశం చేయడం లేదు. ఈ ప్రధాన పంట కాలువలోని మీరు రక్షిత మంచినీటి ప్రాజెక్టు చెరువులకు వెళుతుంది. ఆ నీటినే ప్రజలకు త్రాగునీరుగా సరఫరా చేస్తున్నారు. దీనికి తోడు ఆక్వా రొయ్యల వ్యర్థాలను కూడా కాలవలోకి వదిలేస్తున్నారు. ఎర్రవంతెన నుండి కామనగరువు వరకు పంటకాలుకు ఇరువైపులా ఉన్న రొయ్యల షాపుల వ్యర్థాలను కాలవలోకి పెట్టేస్తున్నారు. నూటికి 80 శాతం రోగాలు నీటివల్లే వస్తాయి. ఈ త్రాగునీరు తాగి చాలామంది రోగాల బారిన పడుతున్నారు.

# భారత సైన్యం విజయాన్ని కాంక్షిస్తూ ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణ

**గోకవరం, పెన్ పవర్,మే 09 :**పాకిస్తాన్ పై జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ లో భాగంగా తమ ప్రాణాలు పణంగా పెట్టి ఎంతో వీరోచితంగా యుద్ధం చేస్తున్న భారతదేశ సైనికుల ప్రాణాలకు రక్షణను ,విజయాన్ని, దేశానికి శాంతిని కాంక్షిస్తూ తొయ్యేరు ఆర్ అండ్ ఆర్ కాలనీలోని కోదండ రామాలయం నందు సూర్యపీఠం సభ్యులు శుక్రవారం ఆదిత్య హృదయ స్తోత్ర పారాయణ నిర్వహించారు.

ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా మాట్లాడుతూ సత్కార్యం సఫలీకృతం కావడానికి యోధులు విజయం పొందడానికి మానవ ప్రయత్నంతో పాటుగా భగవతానుగ్రహం కూడా తోడవ్వాలని కాబట్టి ప్రస్తుతం పాకిస్తాన్ తో పోరాడుతున్న భారతీయ సైనికుల యుద్ధ ప్రయత్నానికి భగవదానుగ్రహం తోడై సైనికుల ప్రాణాలు రక్షింపబడి సైనికులు విజయాన్ని సాధించాలని కోరుకుంటూ దేశమంతటా ఘఆదిత్య హృదయ స్తోత్ర పారాయణ నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో దోసపాటి సుబ్బారావు,సిద్ధా వాసు, మిరియాల వెంకన్నదొర,నండూరి వెంకటలక్ష్మి,కామిశెట్టి నాగేశ్వరరావు,సిద్ధా వరలక్ష్మి, కరిబండి వెంకటేశ్వరరావు, అడబాల నూకరాజు,పిల్లంగోరు పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎపిఎస్ఆర్టీసీ 10వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ ట్రైనీలకు సర్టిఫికెట్ల బహుకరణ




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, మే 9 :** అమలాపురం ఎపిఎస్ఆర్టీసీ డిపోలో నిర్వహించుచున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 32రోజులు శిక్షణ పూర్తిచేసుకున్న 10వ బ్యాచ్ 16 మంది అభ్యర్థులకు శుక్రవారం జిల్లా రవాణా శాఖ అధికారి డి.శ్రీనివాసరావు,సర్టిఫికెట్లు అందజేసారు. ప్రతీ ఒక్కరూ భద్రత తో కూడిన డ్రైవింగు సామాజిక బాధ్యతగా భావించాలి అని తెలియజేశారు. ఎస్టీపీ రాఘవ కుమార్, %ఞూ/ ఖచీూవీ% మాట్లాడుతూ శిక్షణ నిమిత్తం ఆర్.టీ.సి. శిక్షణా కళాశాలను ఎంపిక చేసుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమలాపురం డిపో మేనేజర్ సి.హెచ్.ఎస్.ఎన్.మూర్తి ఆర్టీసీ శిక్షణ కళాశాల నందు డ్రైవర్లకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు మెయింటెనెన్స్ విషయమై అవగాహన కల్పించడం జరుగుతుంది అని త్వరలో జూన్ నెల రెండవ వారంలో 11వ బ్యాచ్ శిక్షణ తరగతి ప్రారంభమౌతున్నదని, ఆసక్తి గల అభ్యర్థులు %వీస%.రజాక్, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్, 7382909588 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో %+.=.ా%.దేవి అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్), ప్రతిమా కుమారి అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్), శ్రీ రామరావు సెక్యూరిటీ యస్.ఐ, శ్రీ వరహాలబాబు ఒ.పి.ఆర్.యస్ సూపర్వైజర్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్, భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎస్ .యానాం లో పోలీసు, రెవెన్యూ , మెరైన్ మరియు వేదాంత కంపెనీ అధికారుల మాక్ డ్రిల్ - ప్రజల భద్రత పై అవగాహన కార్యక్రమం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం, మే 9 :** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం...సంఘ విద్రోహ చర్యలను అడ్డుకోవడం, శాంతిభద్రతలు కాపాడటం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం ఈ డ్రిల్ యొక్క ప్రధాన లక్ష్యం అని రూరల్ సీఐ ప్రశాంత్ అన్నారు.

అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు, అనుమానాస్పద వస్తువులు కనిపించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, సైరన్ మోగినప్పుడు ఎలా స్పందించాలి అనే విషయాలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు, ఇతర శాఖల సమన్వయంతో చేపట్టే చర్యలను వివరించారు.ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు. ఈ మాక్ డ్రిల్ లో ఎస్.ఐ ఉప్పలగుప్తం, రెవెన్యూ అధికారులు , వేదాంత కంపెనీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం.





**కె గంగవరం పెన్ పవర్ మే 9:** మండల కేంద్రమైన కే గంగవరం గ్రామంలో దంగేరు సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళ్యాణం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణలు,పువ్వులతో ప్రత్యేక లంకరణ చేశారు.ఆలయ అర్చకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. కే గంగవరం మండలం కోటిపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు.కోటిపల్లిలో శ్రీ రాజరాజేశ్వరి సమేత చాయ సోమేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కొత్తకోట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత రాజగోపాల స్వామి వారి కళ్యాణం ఆలయ అర్చకులు సుదర్శన దొరబాబు, ఆల్ ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిప్యూటీ తాసిల్దార్ తేజస్వినికి వినతి పత్రం....



**అడ్డతీగల, పెన్ పవర్, మే09:**మండల కేంద్రమైన అడ్డతీగల లో తాసిల్దార్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ తేజస్వి కి వినతి పత్రం అందజేసిన పాత్రికేయులు, వివరాల్లోకెళ్తే సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, పోలీసులు దాడి చేయడాన్ని అడ్డతీగల పాత్రికేయులు తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్ తేజస్వినికి వినతిపత్రం అందజేశారు, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం లాంటి పత్రికలను భయపెట్టాలని చూడడం పత్రికా స్వేచ్ఛను హరించడం అని పోలీసులు కు తగదని అన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా దాడి చేసి తనిఖీలు నిర్వహించడం సమంజసం కాదన్నారు.

## అంగరంగ వైభవంగా తంటికొండ వెంకన్న కళ్యాణ మహోత్సవం

**టిటిడి తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు**

**గోకవరం, పెన్ పవర్,మే 09 :** తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి ఏటా వైశాఖ శుద్ధ ఏకాదశి నుండి వైశాక శుద్ధ పౌర్ణమి వరకు ప్రతి ఏడాది అత్యంత వైభవంగా ఐదు రోజులపాటు స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ.ఈ సంధర్భంగా తిరుపతి తిరుమల దేవస్థానం తరుపున జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ , మణమ్మ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దేవస్థానం మాజీ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర సువర్ణ తులసి దంపతులు,ఆలయ కార్య నిర్వహణ అధికారి వడ్డాది సత్యనారాయణ , కూటమి నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు . ముందుగా వేద పండితులు హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం స్వామివారి కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న మున్సిపల్ కార్మికులు పనులు నిలుపుదల

**ఎమ్ హెచ్ ఓ పృథ్వీ చరణ్ కు సమ్మె నోటీసు అందజేత**

**కాకినాడ. పెన్ పవర్ మే 09 :** మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని దేశవ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మె లో మున్సిపల్ పాల్గొనేందుకు శుక్రవారం ఉదయం కాకినాడలో స్థానిక మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృద్వి చరణ్ కి ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందచేయడమైనది.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను (ఆప్కాస్ వర్కర్స్) పర్మినెంట్ చేయకుండా రిటైర్మెంట్ పేరుతో వారిని విధుల నుండి తొలగించారని, కనీసం ముందస్తు సమాచారం గా ఏ విధమైన నోటీసులు ఇవ్వకుండా విధుల నుండి తొలగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. 60 సంవత్సరాల వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని, వారసత్వ హక్కుగా కుటుంబీకులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు.కాకినాడ స్పెషల్ శానిటేషన్,టాయిలెట్ వర్కర్స్ లకు సుమారు ఐదు నెలలుగా జీతాలు చెల్లించలేదని, కార్మికులకు జీతాలు సకాలంలో మంజూరు కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అప్పులు ఊబిలో కరుకుపోతున్నారని,ప్రభుత్వం వెంటనే వారికి బకాయి జీతాలు చెల్లించాలని, మే 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పనులు నిలుపుదల చేసి సమ్మెలో పాల్గొంటామని ఆయన అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాకినాడ స్పెషల్ శానిటేషన్, టాయిలెట్ కార్మికులకు జీతాలు పెండింగ్లో లేకుండా ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు చెల్లించాలని, బిల్లులు మంజూరు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని,మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతూ




విధులు నిర్వహిస్తున్నారని వారికి నెల జీతాలు పూర్తిస్థాయిలో బిల్లులు చేయకుండా నాగాలతో బిల్లులు చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాడ వాడుతున్నారని, పెండింగ్ బిల్లులు మంజూరు కోసం ఆఫీసు కార్యాల చుట్టూ ప్రదర్శన చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధిగా పనులు నిర్వహించకపోతే వారిపై యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, సింగంపల్లి రమణ,జనపల్లి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

- ప్రజల వద్ద నుండి 230 వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు





**రావులపాలెం పెన్ పవర్ మే 9:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజాదర్బార్ ను శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వద్ద నుండి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు.నేటి ప్రజాదర్బార్ కార్యక్రమంలో 230 అర్జీలు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజా వినతులు,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను అందజేస్తున్నట్లు తెలిపారు.రావులపాలెం కు చెందిన ఒక మహిళ సమస్యను ఎమ్మెల్యే సత్యానందరావు కు విన్నవించుకోగా హుటాహుటిన పంచాయితీ కార్యదర్శిని పిలిపించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రజలకు భరోసా కల్పించారు.

## జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి లావణ్య



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 9:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న 11 శతాబ్దంలోకి పురాతనమైన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ,గోపాల స్వామి ఆలయం శుక్రవారం వేకువ జామున స్వామివారి మేలుకొలుపు సేవ, అలంకరణ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు ఖండవల్లి సీతారామాచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. బదిలీ స్వామిని దర్శించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ మాడుగుల జూనియర్ సివిల్ జడ్జి లావణ్య కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. వేద పండితుల అవధాని వేద ఆశీర్వాదం చేయగా, ఆలయ అధికారి ఏ శ్రీనివాస్ స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## చేతికందే ఎత్తులో ఉన్న 11 కేవీ కరెంటు లైన్లు తొలగించాలి



**జగ్గంపేట, పెన్ పవర్, మే 09:** జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో వినాయక నగర్ లో ఇళ్ళ మధ్యలో ఉన్న 11 కేవీ కరెంటు లైన్ తొలగించే విధంగా కృషి చేయాలని జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ను కాండ్రేగుల గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు తుమ్మలపల్లి రమేష్ శుక్రవారం కాండ్రేగుల గ్రామంలో పరిస్థితిని పరిశీలించారు. గ్రామ ప్రజలు తుమ్మలపల్లి రమేష్ తో మాట్లాడుతూ మా కాలనీలో ఈ 11 కేవీ కరెంట్ లైన్ చాలా క్రింద నుండి వేశారని, చేతికి అందేవిధంగా ఉండటం వల్ల జనం ఇబ్బంది పడుతున్నారన్నారు. కరెంటు లైన్ వల్ల చాలా ప్రమాదాలు మా ఊర్లో జరుగుతున్నాయన్నారు. సంవత్సరం క్రితం ఇర్రిపాక గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ డ్రైవర్ ఈ రోడ్డున వచ్చి 11 కేవీ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. ఇల్లు కట్టడానికి వచ్చిన తాపీ మేస్త్రి కి కరెంట్ షాక్ కొట్టిందని తెలియజేశారు. దీనిపై తుమ్మలపల్లి రమేష్ వెంటనే స్పందించి ఎలక్ట్రికల్ డీఈతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. సాధ్యమైనంత త్వరగా ఈ 11 కేవీ కరెంట్ లైన్ ను ఇళ్ల మధ్య నుంచి కాకుండా వేరే ప్రదేశం నుంచి పంపే విధంగా కృషి చేయాలని కోరారు వీలైనంత త్వరగా సమస్య పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. అలాగే ఈ సమస్యను కూటమి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తుమ్మలపల్లి రమేష్ తెలియజేశారు.

## కష్టపడే వారికే పార్టీ పదవులు-ఎమ్మెల్యే వేగుళ్ళ



**మండపేట. పెన్ పవర్.మే 9 :**పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న వారికే కమిటీలలో పదవులకు ఎంపిక చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మండల కమిటీలు మండల అనుబంధ కమిటీల నియామకం పై మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చిన తనకు నేరుగా తెలియజేయాలన్నారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తానని ఎమ్మెల్యే అన్నారు. అనతరం ఆయన మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో 95 శాతం కుటుంబ సాధికారసారథలను నియమించమన్నారు. అన్ని కమిటీలను ఈనెల 18వ తేదీ లోపు 100 శాతం ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్ధ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మాజీ డి.సి.ఎం.ఎస్ చైర్మన్ రెడ్డి ప్రసాద్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి రిమ్మలపూడి వేణుగోపాల దొర, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, మండపేట మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి పుత్సల శ్రీను, అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వై.ఆర్.కె.పరమహంస, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, రామచంద్రపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పువ్వుల చిట్టిబాబు, మాజీ ఎంపిపి లు కాదా వెంకట రాంబాబు, నెక్కంటి రాంజి, ఏడిద నీటి సంఘం అధ్యక్షులు కొలుపోటి సత్యనారాయణ (అబ్బు), రాయవరం మాజీ జెడ్.పి.టి.సి కర్రి కృష్ణారెడ్డి, చోడె పాపారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ వీరమరణం.

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సంతాపం.




**మండపేట.పెన్ పవర్.మే 9 :**శ్రీ సత్యసాయి జిల్లా చెందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ జమ్మూ కాశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాకిస్థాన్ సైన్యం కాల్పుల్లో వీరమరణం పొందిన సంఘటనపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మురళీ నాయక్ ధైర్యం, త్యాగాన్ని కొనియాడారు. తోట త్రిమూర్తులు మాట్లాడుతూ మురళీ నాయక్ లాంటి వీరుల త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆయన వీరమరణం తెలుగు జాతికి, దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.

## గుణ్ణం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిజిహెచ్ కు రిఫ్రిజిరేటర్ బహుకరణ



**కాకినాడ.పెన్ పవర్ మే 9 :**సామాజిక సేవలో ముందుండే గుణ్ణం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్ట్,ప్రియాంక మినరల్స్ అండ్ ప్రాజెక్ట్స్ ఎల్.ఎల్.పి, కాకినాడ ఠ సూపరింటెండెంట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్), కాకినాడ వారికి 500 లీటర్ల సామర్థ్యం గల వోల్టాస్ ఫ్రిజ్‌ను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమం హీమోఫిలియా సొసైటీ,విజయవాడ చాప్టర్ కార్యదర్శి డా.మాగంటి ప్రసాద్ ఆధ్వర్యంలో, కాకినాడ జిల్లా కోఆర్డినేటర్ గ్రూప్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది.ఆసుపత్రిలో ఔషధాల నిల్వకు,సరైన ఉష్ణోగ్రత నిర్వహణకు ఈ ఫ్రిజ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ విరాళం మెరుగైన వైద్య సేవలందించడంలో కీలక భూమిక పోషించనుండగా, పేద ప్రజలకు నాణ్యమైన ఔషధాలు సమయానుగుణంగా అందుబాటులో ఉండేలా చేస్తుంది.

ఈ సేవా కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన గుణ్ణం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్ట్, ప్రియాంక మినరల్స్ అండ్ ప్రాజెక్ట్స్ ఎల్ ఎల్ పి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.అలాగే,ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన మన హీమోఫిలియా సొసైటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## 13 న యుటిఎఫ్ ఆధ్వర్యంలో డి.ఎస్.సి. అవగాహన సదస్సు




**కాకినాడ, పెన్ పవర్ మే 9:**ఈనెల 13 వ తేదీ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డి.ఎస్.సి. అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకత్వం తెలిపారు.శుక్రవారం ఉదయం కాకినాడ యుటిఎఫ్ లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవి చక్రవర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ లు మీడియా తో మాట్లాడారు. అధ్యయనం,అధ్యాపనం, సామాజిక స్పృహ ఆశయాలు గా కలిగిన యుటిఎఫ్ ఉపాధ్యాయుల శ్రేయస్సు, ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ కోసం కృషి చేస్తూ సామాజిక సేవా,సహాయ కార్యక్రమాలు,విద్యా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందన్నారు.దానిలో భాగంగా డి.ఎస్.సి. కొరకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈనెల 13 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గం నుండి కాకినాడ సూర్యకళామందిరంలో అవగాహన క్లాసులు ఏర్పాటు చేసామన్నారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షల శిక్షణా నిపుణులు,పూర్వ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, ఆయన బృందం హాజరై వివిధ అంశాలను బోధిస్తారని తెలిపారు.అదేవిధంగా సదస్సు కి హాజరైన వారికి లక్ష్మణరావు సౌజన్యంతో రూపొందించిన "విద్యా మనో విజ్ఞాన శాస్త్రం" స్టడీ మెటీరియల్ ఉచితంగా అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా మెటీరియల్ బుక్ ఆవిష్కరించారు.వివరములకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు టి. రామలక్ష్మి (9959562666), కె. పెద్దిరాజు (9652677889) లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. రవి చక్రవర్తి, జి. ప్రభాకర వర్మ లతో పాటు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి నగేష్, నాయకులు కె.ఈశ్వరరావు, కాంట్రాక్టు లెక్చరర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## రసాయన పరిశ్రమల్లో అప్రమత్తత అవసరం



**పెద్దాపురం, పెన్ పవర్, మే 9 :** దేశ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రమాదకర రసాయన పరిశ్రమలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని పెద్దాపురం ఆర్డీవో కట్టెద్రి శ్రీరమణి సూచించారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పెద్దాపురం డివిజన్ పరిధిలోని ప్రమాదకర రసాయన పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులు, ఫ్యాక్టరీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రసాయనాలు తయారు చేసే పరిశ్రమలు చుట్టూ నివాసం ఉంటున్న ప్రజలకు అనుకోని సంఘటనలు చోటు చేసుకున్న సందర్భాల్లో, ఇతర సంక్షోభ సమయాల్లో అనుసరించే విధానాలపై ఆయా పరిశ్రమల యాజమాన్యాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ యాజమాన్యాల అజాగ్రత్తతో ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా పరిశ్రమల ప్రతినిధులు తమ పరిశ్రమల చుట్టూ నివాసం ఉంటున్న ప్రజలతో ఎక్కువగా సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. పరిశ్రమల్లో అనుకోని ప్రమాద సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు, సంక్షోభ సమయాల్లో వ్యవహరించాల్సిన విధానాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఏ.వి. మురళీకృష్ణ, పెద్దాపురం డిఎస్పీ డి. శ్రీహరిరాజు, కెబికె బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, అపర్ణ ఎంటర్ ప్రైజస్, ఏఎల్ సామి ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాయల్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్ పోర్ట్స్, అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దేవి ఫిషరీస్ లిమిటెడ్, సిగ్మా సీఫుడ్స్, నెక్కంటి సీఫుడ్స్, తదితర పరిశ్రమలకు చెందిన ప్రతినిధులుపాల్గొన్నారు.

## ఎంపీ సానా ను కలిసిన ఆర్ఎంసి ప్రిన్సిపల్ డా. విష్ణువర్ధన్



**కాకినాడ.పెన్ పవర్ మే 9 :**రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ని రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా నియమితులైన డా.విష్ణువర్ధన్ మర్యాద పూర్వకంగా కలిసారు.

ప్రతిష్ఠాత్మక రంగరాయ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో డా. విష్ణువర్ధన్ శుక్రవారం ఉదయం రాజ్య సభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సానా సతీష్ బాబు డాక్టర్ విష్ణువర్ధన్ కు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందనలు తెలియజేశారు.

## పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పిన ఆర్మీ జవాన్లకు సలాం.

**పిఎం నరేంద్ర మోడీ బాటలోనే దేశం అడుగులు.**

**ఉగ్రవాదం అంతం లక్ష్యంగా త్రివిధ దళాలు - మంత్రి సుభాష్.**



**కె గంగవరం పెన్ పవర్ మే 9 :** ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారతీయ సాయుధ దళాలు చేస్తున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగాఉంది. ఉగ్రదాడిలో మతం చూసి ప్రాణాలు తీయడం ఎంతో బాధాకరం. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో,సహకారంతో దెబ్బకు దెబ్బ తీసిన ఆర్మీ జవాన్లకు సలాం. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ స్థావరాలని ధ్వంసం చేసిన ఆర్మీ జవాన్లకు ఉద్యమ నమస్కారాలు.ఎంతో సాహసో పేతంగా ఆర్మీ జవాన్లు చేపట్టిన ఈ ఆపరేషన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచింది. కోట్లాదిమంది భారతీయులు గర్వంగా తలపైకెత్తుకుని భారత్ కు జేజేలు పలుకుతున్నారు. త్రివిధ దళాలకు అండగా నిలుద్దాం.రాబోయే రోజుల్లో భారతదేశం వైపు చూడాలంటే ఉగ్రవాద సంస్థల గుండెల్లో వణుకు పుట్టి భయపడే పరిస్థితి ఉండాలి. ఇప్పటివరకు ఎన్నో అక్రమాలు చేసిన పాకిస్తాన్ ను వదిలిపెట్టాం.. ఇకనుంచి వదిలిపెట్టే ప్రసక్తే లేదు.. ఖబర్దార్ పాకిస్తాన్ ద్రోహుల్లారా.. మా దేశమంతా ఒకేసారి "జై భారత్ "అనే నినదిస్తే ఆ శబ్దానికే సగం చస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కిక్ బాక్సింగ్ క్రీడాకారిణికి ఎస్పీ అభినందన



**కాకినాడ.పెన్ పవర్ మే 9 :**అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ శిక్షణలో ప్రతిభ చాటిన కె.లేఖా నిహారికను కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అభినందించారు.కాకినాడకు చెందిన కె. లేఖా నిహారిక,ఏప్రిల్ 21 నుండి 30వ తేదీ వరకు కేరళలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ శిక్షణ శిబిరంలో తన ప్రతిభను చాటారు. తన ప్రతిభతో ఈమె ఈ సంవత్సరం జూన్ 12 నుండి 15 వరకు జరగబోయే 30వ హంగేరియన్ వాకో వరల్డ్ కప్ కు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్,శ్రీకారిణి కె. లేఖా నిహారిక ను అభినందించి, ఆమె చూపిన పట్టుదల, కృషి యువతకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.వచ్చే నెలలో జరగబోయే వరల్డ్ కప్ లో కూడా మంచి ప్రతిభ చూపి, విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ ఉమా రామేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు





**పెనుమంట్ర,పెన్ పవర్,మే-09:**మండలంలోని సత్యవరంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఈనెల 12వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. గురువారం అమ్మవారిని, అయ్యవారిని మిరియాల వెంకట శ్రీనివాస్ గంగ మనేమ్మ దంపతుల ఆధ్వర్యంలో పెళ్లి కుమార్తెను, పెళ్లికొడుకుని చేయుట జరిగిందని, సాయంత్రం 6 గంటల నుండి కళ్యాణం నిర్వహించి, అన్న ప్రసాద వితరణ చేపట్టినట్లు ఆలయ కమిటీ తెలిపింది. 12వ తేదీ రాత్రి పుష్పోత్సవ కార్యక్రమం, అనంతరం దంపత తాంబూలాలు, ప్రసాద వితరణ జరుగునని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తులందరూ తిలకించి అమ్మవారి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ తెలిపింది.

## ఘనంగా పోతురాజు బాబు విగ్రహ పునఃప్రతిష్ట



**గంగవరం, పెన్ పవర్, మే 9:**గంగవరం గ్రామ శివారులో గల శ్రీ గడి పోతురాజు బాబు స్వామి గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఆవరణలో గల శ్రీ పోతురాజు బాబు దేవాలయంలో శుక్రవారం స్వామి వారి విగ్రహపునః ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణ భక్తుల జయ జయ నినాదాలతో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ కనుల పండుగ జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా నిర్వహించిన హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాల లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఐదు రోజులపాటు ఆలయం వద్ద జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగాదేవి, ఉప సర్పంచ్ పరదా



వెంకటేశ్వర్ల దొర, జనసేన మండల కమిటీ అధ్యక్షుడు సిద్దు, టిడిపి నాయకులు సత్యవేణి ఆలయ కమిటీ సభ్యులు వై ఆర్ కె ప్రసాద్, రాణి, రామయ్యమ్మ, మల్లేశ్వరి, వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధిలో సర్పంచ్ సుభాష్ కృషి ప్రత్యేకం-ఎమ్మెల్యే బండారు..







**ఆలమూరు, పెన్ పవర్,మే09:**గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు సాధనలో సర్పంచ్ సంగీత సుభాష్ చేసిన అవిశ్రాంతమైన కృషి ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఓఎన్జీసీ ఈడీ సంతాన దాస్ కొనియాడారు. పినపళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓఎన్జీసీ సహకారంతో శుక్రవారం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచ్ సుభాష్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే బండారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా చరిత్రలో మును పెన్నడూ లేని విధంగా రాష్ట్ర స్థాయిలో పేదరిక నిర్మూలన, అందరికి ఉపాధి కల్పన అనే అంశాలపై అవార్డు సాధించడం గర్వకారణ మన్నారు. పినపళ్ల గ్రామ ప్రతిష్టను జాతీయ స్థాయికి తీసుకువెళ్ళిన ఘనత సర్పంచ్ సుభాష్ కే దక్కుతుందన్నారు. గ్రామాన్ని 1.98 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయడమే కాకుండా పారిశ్రామిక ప్రగతిని ప్రోత్సహించి అనేక మందికి ఉపాధి సౌకర్యాలు కల్పించడం,పారిశుధ్య చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. అదేవిధంగా గ్రామ మౌలిక సదుపాయాల కల్పన గురించి ఎంఎల్ఏ బండారు అడిగి తెలుసుకుని నిధుల మంజూరుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓఎన్జీసీ సహకారంతో సుమారు రూ.10 లక్షల వ్యయంతో చెత్తను తరలించేందుకు కొనుగోలు చేసిన ట్రాక్టర్ అండ్ ట్రాలీని ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు సాధించిన సర్పంచ్ సుభాష్ కు ఘన సత్కారం జరిగింది. ఎంఎల్ఏ సత్యానందరావు, జనసేన నేత శ్రీనివాస్, ఓఎన్జీసీ ఈడీ సంతాను దాస్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సర్పంచ్ కు పూల మాలలు వేసి, శాలువా కప్పి,మెమోంటోను బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఓఎన్జిసి సిబ్బంది,పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో 11న ఉచిత కంటి వైద్య శిబిరం

**గంగవరం, పెన్ పవర్, మే 9:**ఈ నెల 11న రామ కృష్ణ మిషన్, రాజమహంద్రవరం ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం, సిరిగిందల పాడు లోగల రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అవరణములో ఉచిత కంటి వైద్య శిబిరం పరమ హంస యోగానంద నేత్రాలయ వేమగిరి వారిచే నిర్వహించడం జరుగుతుందని

రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజి మహారాజ్ తెలిపారు. ఈ శిబిరం లో కంటి పరీక్షలు ఉచితం గా చేసి, అవసరమైన వారికి మందులు, కళ్ళ జోళ్లు, ఇవ్వనున్నట్లు స్వామీజీ తెలిపారు. అలాగే కంటి ఆపరేషన్లు (కాటరాక్ట్) అవసరమైన వారికి పరమ హంస యోగానంద నేత్రలయ వేమాగిరి, తరలించనున్నట్లు స్వామీజీ తెలిపారు. కంటి ఆపరేషన్లు నిమిత్తం వచ్చు వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు తెల్ల రేషన్ కార్డు తీసుకుని రావలెనని ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగ పరచుకోవాలని స్వామీజి కోరారు.

## ఆరోగ్య కేంద్రంలో ఓపి పేషెంట్ షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఆలమూరు, పెన్ పవర్,మే09:**మండలంలోని పెదపళ్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ విభాగం వద్ద వెయిటింగ్ షెడ్డును శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ ప్రారంభించారు. ఓఎన్జిసి నిధుల నుంచి 10 లక్షల రూపాయలు అలాగే మండల పరిషత్ నిధుల నుంచి 2 లక్షల రూపాయలతో ఈ షెడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ షెడ్డు నిర్మాణం వల్ల అవుట్ పేషంట్ వారికి ఇబ్బందులు తొలగనున్నాయని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. అనంతరం పెదపళ్ళ గ్రామానికి ఓఎన్జిసి సహకారంతో సుమారు పది లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన చెత్తను తరలించేందుకు ఉపయోగించే ట్రాక్టర్ను, ట్రాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, డాక్టర్లు ,కూటమి నాయకులు కార్యకర్తలు, ఏఎన్ఎం ఆశా వర్కర్లు,పాల్గొన్నారు.

## వి.ఆర్.పురం పత్రికా సోదరులు ఆవేదన



**వి.ఆర్.పురం పెన్.పవర్.మే 9:**పత్రికా స్వేచ్ఛ కు భంగం కలిగించేలా అధికారులు వ్యవహారశైలి ఉందని,వి.ఆర్.పురం పత్రికా సోదరులు ఆవేదన వ్యక్తం చేశారు.సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటి పై ఎటువంటి కారణం లేకుండా తనిఖీలు చేయడం పత్రిక స్వేచ్ఛ ను హరించడమే అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ చర్య పై తీవ్రంగా ఖండిస్తున్నాము.మండలంలోని రేఖపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వద్ద శుక్రవారం సీనియర్,సూపర్డెంట్ రామయ్య,మడకం రామకృష్ణ,కు ఈ సమస్య పై వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు ఎక్కేల నాగేంద్ర బాబు (మీ వార్త )ముత్యాల సాయి కుమార్,(పెన్ పవర్ )ధన్నాన రామారావు,(ఆంధ్రపత్రిక ) కప్పల కృపారావు (వుదయం) గోలి వికాస్,( సాగర శబ్దం) కోట్ల నరేష్,( పెన్ షాట్) యడ్ల రాజు,(ప్రజా పవర్ ) తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పాటించండి క్షేమంగా ఇంటికి చేరండి.



సిఐ విద్యాసాగర్.

**ఆలమూరు, పెన్ పవర్,మే09:**ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల నివారణకు భద్రత నియమావళి తప్పనిసరిగా పాటించాలని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ పేర్కొన్నారు. మండలంలోని జొన్నాడ జాతీయ రహదారి, కాకినాడ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డుపై ఆలమూరు ఎస్సై ఎం అశోక్ తో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురు ద్విచక్ర వాహనదారులను, ఒక ట్రాక్టర్ డ్రైవరు, మరొక లారీ డ్రైవర్ల పై కేసులు నమోదు చేసినట్లు సీఐ విద్యాసాగర్ వెల్లడించారు. బస్సులో వెళ్లే ప్రయాణికులు బాణాసంచా, మద్యం బాటిల్స్ వంటివి తీసుకుని వెళ్లరాదని సూచించారు. అలాగే వాహనాలకు సరైన పత్రాలు లేని వాహనదారులకు రూ. 15 వేలు అపరాధ రుసుము విధించారు. అలాగే రోడ్డుపై వెళ్లే వాహనదారులకు రోడ్డు భద్రత నియమావళి పై అవగాహన కల్పించారు. రోడ్డు మధ్యలో వాహనాలను ఆపి ప్రయాణికులను ఎక్కించడం, దింపడం వంటివి చేయరాదని, ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో గంటలకొద్ది వాహనాలను ఆపరాదని, ఆటోలపై పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని తెలిపారు. ముఖ్యంగా అతివేగంతో వాహనాలను నడపరాదని సూచించారు. అలాగే ప్రతి వాహనానికి సంబంధించిన పత్రాలు వాహనంతోనే ఉంచుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో హైవే పోలీస్పె,ట్రోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ లో 40 ప్రోస్ ఘన విజయం.





- యూనిటీ కప్ చింతపల్లి సీజన్-3 టోర్నీ
- మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా తేజ
- బీజేపీ నేత శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం.

**చింతపల్లి పెన్ పవర్ మే 9:-** చింతపల్లి డిగ్రీ కళాశాల మైదానంలో జరుగుతున్న అంతర్రాష్ట్ర క్రికెట్ క్రీడా పండుగ యూనిటీ కప్ చింతపల్లి సీజన్-3 టోర్నమెంట్‌లో శుక్రవారం నిర్వహించిన మ్యాచ్‌లు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. వీటిలో 40 ప్రోస్ జట్టు మరియు బంధ వీధి జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఆద్యంతం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసింది. పొట్టి ఫార్మాట్‌లో నిర్వహించిన ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బంధ వీధి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 73 పరుగులు చేసింది. ప్రారంభంలో నెమ్మదిగా సాగిన వారి ఇన్నింగ్స్‌కి మధ్య ఓవర్లలో కొంత జోష్ వచ్చినా, 40 ప్రోస్ బౌలర్ల కట్టుదిట్టమైన ప్రదర్శన కారణంగా భారీ స్కోరు చేయలేకపోయారు. అనంతరం లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన 40 ప్రోస్ జట్టు ప్రారంభంలో కొంత ఒత్తిడికి గురై మూడు వికెట్లు నష్టపోయినా, నాలుగో ఓవర్లో నుంచి ఆ జట్టు అందుకుని ధాటిగా ఆడింది. ముఖ్యంగా యువ ఆటగాడు తేజ చురుకైన బౌలింగ్ ప్రదర్శనతో నాలుగు కీలక వికెట్లు తీసి ప్రత్యర్థులను కట్టడి చేయడమే కాకుండా, బ్యాటింగ్‌లోనూ చురుగ్గా వ్యవహరించాడు. ఈ ప్రతిభకు ఫలితంగా అతడికి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ పురస్కారం లభించింది. బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కందుల శ్రీనివాసరావు చేతుల మీదుగా తేజకుప్రత్యేకంగారూపొందించిన శీల్డును అందజేసారు. 40 ప్రోస్ జట్టు కెప్టెన్ చల్లంగి నరేష్ నేతృత్వంలో బలమైన ప్రదర్శన కనబరిచిన ఈ విజయం, టోర్నీలో వారికి మరింతమన్ననతీసుకువచ్చింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా యువ క్రీడాకారులకు వేదికలుగా నిలుస్తుండటంతో, వారు తమ ప్రతిభను చాటుకునే అవకాశాలు పొందుతున్నారు. అలాగే, స్థానిక క్రీడాభిమానులకు నిత్యం ఉత్సాహభరితమైన వినోదాన్ని అందిస్తోంది. టోర్నమెంట్ నిర్వాహకులు దొండ చినబాబు, వజ్రపు లోకేష్, తరుణ్, బిజెపి అల్లూరి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు గొర్లె సోమేశ్ తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు సద్వినియోగం చేసుకోవాలి.

- మార్పులు, చేర్పులకు కూడా అవకాశం
- డిజిటల్ అసిస్టెంట్ కిల్లో రమేష్.



**చింతపల్లి పెన్ పవర్ మే 09 :** చింతపల్లి మండలం కొత్తపాలెం పంచాయితీ1 సచివాలయంలో కొత్త రేషన్ కార్డులసర్వీసులుముమ్మరంగాజరుగుతున్నాయని, కొత్తపాలెం సచివాలయం 1 డిజిటల్ అసిస్టెంట్ కిల్లో రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,బియ్యం (రేషన్)కార్డుకోసంఎదురుచూస్తున్న వారికి తీపికబురు అన్నారు. కొత్త కార్డుల మంజూరుతో పాటు ఉన్న కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూటమి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. ఇప్పటివరకూ కార్డులేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే కార్డులో సభ్యుల చేరిక, కార్డు విభజన, కార్డు నుంచి కుటుంబ సభ్యుల పేర్లు తొలగింపు, చిరునామా మార్పు, ఆధార్ నంబరుతో అనుసంధానంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చిందన్నారు. కార్డులో మార్పులు, చేర్పులకు సంబంధించి బుధవారం నుంచే ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందనీ ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇదిలావుండగా రేషన్ కార్డుల్లో మార్పులకు కూడా ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఉదాహరణకు ఒక ఇంట్లో యజమాని తన కుమారుడికి వివాహం చేసిన తరువాత కోడలి పేరును కార్డులో చేర్చాలి. అలాగే కుమార్తె పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్లిపోతే కార్డు నుంచి పేరు తొలగించాలి. ఇంకా కొడుకు, కోడలు కొత్తకాపురం పెట్టుకుంటే వారికి వేరుగా కార్డు కావాలి. ఇటువంటి వారంతా మార్పు కోసం చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ, జనసేన పార్టీ, నాయకుడు మఠం శ్రీనివాస్, టిడిపి పార్టీ చింతపల్లి మండల, యువత అధ్యక్షుడు వంజరి గణపతి నాయుడు, చిన్నారావు, గోపినాయక హరిబాబు, గోపినాయక సూరిబాబు, పల్టాసింగి అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులో పలు అంశాల అవగాహన






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, మే 9:**శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు మానవ అక్రమ రవాణా, తప్పిపోయిన, ఆచూకీ తెలియని పిల్లల కేసులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మొదలగు అంశాలపై సంబంధిత అధికారులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాకు ముఖ్య కారణాల గురించి వివరించారు. వివిధ సామాజిక మాధ్యమాలలో అపరిచితులతో స్నేహాల వల్ల అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటే ఇలాంటి నేరాలు తగ్గుతాయన్నారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తప్పిపోయిన పిల్లల ఆచూకీ అంత సులభంగా లభించదని, అలా తప్పిపోయిన పిల్లల పరిస్థితి ఆందోళనకరంగా మారుతుందని గుర్తుచేశారు. తప్పిపోయిన, ఆచూకీ తెలియని పిల్లలు, అక్రమ రవాణాకు గురవుతున్న బాధితులను కాపాడేందుకు వివిధ ప్రభుత్వ శాఖలు తీసుకోవలసిన చర్యలు ఏమిటి, అటువంటి బాధితులకు అందుబాటులో ఉన్న న్యాయ సేవల గురించి వివరించారు. నల్సా వారి అక్రమ రవాణా బాధితులు, వాణిజ్య పరమైన లైంగిక దోపిడీ బాధితుల పథకం, 2015 ద్వారా అందిస్తున్న సేవల గురించి తెలిపారు. మానవ అక్రమ రవాణా, తప్పిపోయిన, ఆచూకీ తెలియని పిల్లల సంబంధిత కేసులలో ఉచిత న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం మహిళా పోలీసు స్టేషన్ డి.ఎస్.పి కె.వి.సత్యనారాయణ, జిల్లా పాఠశాల విద్యాధికారి కె.వాసుదేవరావు, ఒఫ్ లేబర్ అసిస్టెంట్ కమీషనర్ బి.ఎస్.ఎన్.వల్లి , చైల్డ్ వెల్ఫేర్ కమీషనర్ పి.సూర్య ప్రభావతి, పోలీస్ అధికారులు, ఆషా వర్కర్స్, ఏ.ఎన్. ఎమ్ లు, మహిళా పోలీసులు, పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ం

## గత వైసిపి ప్రభుత్వం రహదారులను నిర్లక్ష్యం చేసింది.

- కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారులకు మహర్దశ.
- సింహాద్రిపురం తారు రోడ్డు పనులను పరిశీలించిన జ్యోతుల నవీన్ కుమార్.






**కిర్లంపూడి, పెన్ పవర్, మే 9:** గత వైసీపీ పాలనలో ఒక గుంత కూడా పూడ్చకుండా గ్రామీణ రోడ్లు నిర్మాణం పై నిర్లక్ష్యం చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే రహదారుల నిర్మాణంపై దృష్టిసారించడమే కాకుండా కాకుండా, గ్రామీణ రోడ్ల నిర్మాణ పనులు శర వేగంగా చేపట్టిందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలం వీరవరం భూపాలపట్నం, కిర్లంపూడి సింహాద్రిపురం తారు రోడ్డు పనులను ఆయన పంచాయితీ రాజ్ డి ఈ, ఉమాశంకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడమే కాకుండా రోడ్లపై పడిన గోతులను కూడా పూడ్చకపోవడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం రోడ్ల నిర్మాణం పై దృష్టి సారించడమే కాకుండా, నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టిందన్నారు. గత కొన్ని ఏళ్లుగా రోడ్లు అభివృద్ధికి నోచుకోకపోవడంతో జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గ్రామీణ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా ఎమ్మెల్యే నెహ్రూకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని నవీన్ కుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, వీరంరెడ్డి కాశీ బాబు, నీలం శ్రీను, తూము కుమార్, పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్,ఎంపిడిఓ బావిశెట్టి హరికృష్ణ,కంచుమర్తి రాఘవ, గొల్లపల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు అబార్షన్లు



**నల్గొండ, మే 9, పెన్ పవర్:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ఆర్ఎంపీ క్లినిక్లు, అనుమతి లేని రక్త పరీక్షా కేంద్రాలు.. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్నాయి. విచ్చలవిడి వైద్యంతో ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.పరిధి దాటి వైద్యం చేస్తున్న కొందరు ఆర్ఎంపీలు పేదల ప్రాణాలు తీస్తున్నారు. ఆర్ఎంపీ బోర్డుతో కొందరు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారు. ప్రాథమిక చికిత్స చేయాల్సిన వారు రోజుల తరబడి వచ్చీరాని వైద్యం చేస్తున్నారు. రోగి ప్రాణాలకే ప్రమాదం వచ్చేలా వ్యవహరిస్తున్నారు.లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం. ఈ పరీక్షలు నిర్వహించినట్టు తేలితే కఠినశిక్షలు అనుభవించక తప్పదు. అందుకే వైద్యు లు ఈ పరీక్షలు చేయడానికి నిరాకరిస్తుంటారు. పుట్టబోయే బిడ్డ ఆడా..మగా అన్నది తెలుసుకోవడానికి ప్రయత్నించడం కూడా నేరం. ఈ విషయంలో డాక్టర్లు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తుంటారు. ఎవరు ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా పుట్టబోయే బిడ్డ%ഢ%ఆడా మగా అన్నది వెల్లడించరు.కానీ కొందరు అక్రమార్కులైన డాక్టర్లు మాత్రం దీన్నో ఆదాయవనరుగా చూస్తున్నారు. పుట్టబోయేది అమ్మాయి అని తేలితే కమిషన్లకు కక్కుర్తి పడి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మంది వైద్యరంగంలో మాఫి యాగా ఏర్పడి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత అధికారులు కన్నీళ్లు హడావుడి చేస్తున్నారు. తర్వాత చూసి చూడనట్లు వ్యవహిస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా పట్టణ కేంద్రం లింగ నిర్ధారణకు, అబార్షన్లకు కేరాఫ్‌గా మారింది. ఆస్పత్రులు భ్రూణ హత్యలకు ప్రసిద్ధి చెందాయి. ఇటీవల తిరుమలగిరి సాగర్ ప్రాంతంలోనూ లింగనిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. కొంతమంది ఆర్ఎంపీలు మీడియేటర్లుగా ఉంటూ ఈ దందా సాగిస్తున్నారు.అబార్షన్ చేయటానికి ఒక్కొక్కరి నుంచి రూ.25వేలు వసూలు..లింగ నిర్ధారణ పరీక్షలు చేసి..అబార్షన్ సాగర్ నియోజకవర్గ హాలియా పట్టణ కేంద్రం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్ఎంపీలు వైద్యులుగా కన్నా కమిషన్ ఏజెంట్లగానే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఇక్కడ జరిగే మరో దారుణం.. కొన్నిసార్లు స్కానింగ్లో అమ్మాయన్న విష యం స్పష్టంగా తేలకపోయినా%ഢ%అబార్షన్ డబ్బుల కోసం గర్భస్థ శిశువు అమ్మాయే అని చెబుతున్నారు కొందరు వైద్యులు.అబార్షన్ పూర్తయ్యాక అసలు విషయం తెలిసినా తల్లిదండ్రులు ఏం చేయలేక తేలుకు ట్టిన దొంగల్లా ఉండిపోతున్నారు. ఆడపిల్లా? మగపిల్లాడా అని చెప్పటానికి కోడ్ లాంగ్వేజ్..అసలు లింగనిర్ధారణ చేయడం, ఆడపిల్ల అని తేలితే అబార్షన్ చేయడం చట్టవిరుద్ధమని తెలిసినా.. ఆర్ఎంపీల మధ్య వర్తిత్వం లేకుండా వచ్చే గర్భిణులకు లింగనిర్ధారణ పరీక్షలు జరిపినప్పటికీ పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అన్నది చెప్పరు.ఆర్ఎంపీ ద్వారా వస్తే మాత్రం%ഢ%పుట్టబోయేది ఎవరో తెలుసుకోవడం చిటికెలో పని. అయితే ఇది చట్టరీత్యా నేరం కాబట్టి%ഢ%ఎవరూ నేరుగా మాట్లాడుకోరు. ఎలాంటి వైద్య పరమైన రసీదులూ ఉండవు. పుట్టబోయేది ఎవరో తెలుసుకునేందుకు డాక్టర్లకు, రోగులకు మధ్య ఓ కోడ్ లాంగ్వేజ్ ఉంటుంది. చిటికెనవేలు చూపిస్తే అబ్బాయని, రెండు వేళ్లు చూపిస్తే పాప అన్నది అక్కడికి వచ్చిన అందరికీ అర్థమవుతుంది.ఆర్ఎంపీలు అనేకమంది ప్రయివేట్ నర్సింగ్ హోమ్లకు కమిషన్ ఏజెంట్లుగా పనిచేస్తూ భారీగా సంపాదిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,ఆడపిల్లంటే చిన్నచూపు, ప్రజల్లో అవగాహనారాహిత్యం వంటివి ఆర్ఎంపీలకు, అక్రమంగా డబ్బులు సంపాదించ చాలనుకునే డాక్టర్లకు వరంగా మారుతున్నాయి. వైద్యారోగ్య శాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులపై అరకొర నిఘా వేస్తున్నారునిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రి లపై నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. 'దొరికితేనే దొంగ.. లేకపోతే దొర.' అన్న చందాన ఆసుపత్రి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అక్రమ మార్గం పట్టిన వైద్యులు, సిబ్బంది భ్రూణ హత్యలు చేసి శిశు వులను చిదిమేస్తుంటే, ఆ అమానుషాన్ని ఆపాల్సిన వైద్యారోగ్య శాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ముడుపులకు ఆశపడుతున్నారు. దీంతో సామాన్యుల ప్రాణాలు గాలిలో దీపాలవుతున్నాయి. ప్రైవేట్ హాస్పిటల్స్ కాసుల దందాలో భాగం అవుతున్న ఆర్ఎంపీలకు చెక్ పెడితే అక్రమ అబార్షన్ అవడమే కాదు నకిలీ వైద్యుల ఆగడాలను అరికట్టవచ్చంటున్నారు. పల్లెల్లో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆర్ఎంపీ డాక్టర్లే.దేవుళ్లను ఎంతగా నమ్ముతారో అంతకన్నా ఎక్కువగా గ్రామాల్లో ఆర్ఎంపీలను నమ్ముతారు. కుటుంబంలో ఎవరికి ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్ఎంపీ దగ్గరకు పరుగెత్తుకుని వెళ్తారు. అయితే ఆ గుడ్డి నమ్మకమే ఆర్ఎంపీ డాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తుండగా కొన్నిసార్లు రోగుల ప్రాణాల మీదకు తెచ్చిపెడుతుంది. పల్లెల్లో ఆర్ఎంపీల క్లినిక్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుండగా ఓ తెలుగు సిని మాలో చూసినట్లు అర్హత లేని శంకర్ దాదా ఎంబీబీఎస్ డాక్టర్లు ఇంజక్షన్ల దగ్గర నుండి మొదలుకొని సున్తి వంటి చిన్నపాటి ఆపరేషన్ల వరకు ఎంచక్కా చేసేస్తున్నారు. మరికొందరు అదే క్లినిక్లు అనుబంధంగా మెడిక ల్ షాప్స్, పాథాలజీ ల్యాబ్స్ నిర్వహిస్తూ రోగ నిర్ధారణ పరీక్షలు చేసేస్తున్నారు.గ్రామాల లో ఆర్ఎంపీల వద్ద వైద్యం చేయించుకొని రోగం ముదిరిపోయాక డాక్టర్ల దగ్గరికి పరిగెత్తేవారు చాలా మందే ఉన్నారు. అసలు ఆర్ఎంపీల వైద్యంతోనే ప్రాణం మీదికి తెచ్చుకొనే వాళ్లు కూడా ఉన్నారు. దీనికి కారణం జిల్లాలో జనాభాకు తగ్గట్టు వైద్య లు లేకపోవడమే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరి నుంచి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి దాకా అన్ని స్థాయిల్లో సరైన వైద్యం అందుబాటులో లేదు.ఇది నల్లగొండ జిల్లా లో ఆర్ఎంపీలకు కలిసి వచ్చింది. జబ్బు చేశాక దూర ప్రయాణం చేయడానికి ఓపిక లేక కొందరు... ప్రైవేటు ఆస్పత్రులంటే బిల్లులకు జడిసి ఇంకొందరు ఊళ్లలో అందుబా టులో ఉండే ఆర్ఎంపీల దగ్గరే వైద్యం చేయించుకుంటున్నారు. ఇదే అదనుగా వారు రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు.పట్టణాల్లో ఉండే ప్రైవేటు, కార్పొరేటు ఆస్పత్రుల యాజమాన్యాలతో.. వైద్యులతో కుమ్మక్కయి ఫలానా ఆస్పత్రికి వెళ్లండ ని రోగులను పంపిస్తున్నారు. ఆర్ఎంపీలు పంపిన రోగి వద్ద నుంచి ఆ ఆస్పత్రులు పరీక్షలు, స్కానింగ్లు అంటూ రూ.వేలకు వేలు గుంజుతున్నాయి. అందులో కొంతమొత్తం వీరికి కమీషన్గా చెల్లిస్తున్నాయి. ఆర్ఎంపీలు, ప్రైవేటు ఆస్పత్రుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగుతోంది.పట్టణాల్లో ఆస్పత్రి యాజమాన్యాలు ఓ నలుగురు పీఆర్వోలను నియమించుకుని, ఊరూరా తిరిగి గ్రామాల్లో ఉండే ఆర్ఎంపీలను కలిసి సంబంధాలు పెట్టుకుంటు న్నాయి. రోగులను తమ ఆస్పత్రులకు పంపేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నాయి. వీటినే 'రెఫరల్' అంటారు.వీళ్లు పంపే రోగుల నుంచి వసూలు చేసే బిల్లుల్లో 30 నుంచి 40 శాతం ఆర్ఎంపీలకు రెఫరల్ చార్జీలుగా ఆస్పత్రి యాజమాన్యాలు ముట్టజెపుతున్నాయి. ఈ డబ్బుకు అలవాటు పడిన ఆర్ఎంపీలు అవసరం ఉన్నా లేకపోయినా తమ వద్దకు వచ్చే రోగులను పట్టణా ల్లోని ఆస్పత్రులకు పంపించడం మామూలైంది. ఈ మెడికల్ దందాతో సామాన్యులు దగా పడుతున్నారు.

# అయిన వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు



**వరంగల్, మే 9, పెన్ పవర్:** ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గందరగోళంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లావ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక ఊరు చొప్పున ఎంపిక చేసిన గ్రామాల్లోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారు. మిగిలిన గ్రామాల్లో రోజుకోతీరుగా నిబంధనల పేరుతో లబ్ధిదారుల ఎంపికలను తరచుగా మారుస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఒక్కో నియోజకవర్గానికి ఏడాదికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ప్రకటించారు.ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో 482 గ్రామాలు ఉండగా, 6,35,872 మంది జనాభా ఉన్నారు. జనా భా సంఖ్య కు అనుగుణంగా గ్రామాల వారి గా తొలుత ఇండ్ల కేటాయింపు జరిగింది. ఆ మేరకు పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలుగా విభజించి, క్షేత్రస్థాయికి వెళ్లి ఇండ్లు లేని లబ్ధిదారుల ఫోటోలను తీశారు.ఈ రకంగా రూపొందించిన జాబితా చాన్తాడంత పెరిగిపోవ డంతో, నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మాత్రమే ఏడాదికి ప్రభుత్వం కేటాయిస్తుండడంతో మొదటి సంవత్సరంలోనే గానే లబ్ధిదారుల తగ్గించేందుకు వడపోవడానికి నిర్ణయించి, అర్హులైన జాబితాలో ఉన్న లబ్ధిదారులను ఐదు భాగాలుగా చేశారు. ఆ మేర కు మళ్లీ గ్రామాల్లో కేటాయింపు చేసిన ప్రకారం చూస్తే అర్హులైన వారు ఎక్కువగా ఉండడంతో, మళ్లీ వడపోత కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన అర్హులైన లబ్ధిదారుల్లో ఇండ్ల కేటాయింపు సంఖ్యకు తగ్గ ట్టుగా కుదించేందుకు కొత్త మార్గదర్శకాలను ప్రకటించారు. గతంలో ప్రభుత్వం నుండి ఇండ్లు పొందిన వారిని తొలగించారు. అలాగే ఇప్పటికే అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టిన వారిని పక్కన పెట్టారు. ఆ తర్వాత ట్రాక్టర్, కారు ఉన్న వారిని తొలగించారు. అలాగే కుటుంబంలో ఎవరైనా ప్రభు త్వ ఉద్యోగి ఉంటే వారిని కూడా పక్కకు పెట్టారు.వివరకు ఒక్క కొడుకు ఉండి పక్క గృహం ఉంటే ఇల్లు మంజూరు చేయకూడదని నిర్ణయించారు. ఈ విధంగా వడ పోసి నప్పటికి గ్రామానికి కేటాయించిన ఇండ్ల సంఖ్యకు, మొదటి విడత అర్హులైన వారికి ఇండ్లు కేటాయించే పరిస్థితి కొన్నిచోట్ల లేకపోగా, మరి కొన్ని చోట్ల సంఖ్య ఎక్కువ ఉండి అర్హులైన లబ్ధిదారుల సంఖ్య తక్కువగా ఉండటంతో వచ్చే ఏడాది జాబితాలో ఉన్న వారిని చేర్చుతున్నారు. ఇలా చేర్పులు మార్పులతోనే కాలం వెళ్లదీస్తుండడంతో ఇప్పటికీ అర్హులైన లబ్ధిదారుల ఎంపిక వ్యవహారం ఓ కొలిక్కి రావడం లేదంటున్నారు.దీనితో పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో మినహా ఇతర గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు వ్యవహారం రోజుకో తీరుగా మారుతూ గందరగోళంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ కమిటీ ప్రతిపాదించిన వారికి పలు గ్రామాల్లో చోటు దక్కడం లేదని, ఇంకొన్ని చోట్ల అనర్హులకు కట్టబెడుతున్నారని ఇండ్ల మంజూరుకు ఎంపిక చేస్తున్నారని విమర్శలు వస్తు న్నాయి. అయితే మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ ఇవ్వలేదని అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.తాతల కాలం నుండి పాతకాలం మట్టి ఇంట్లోనే ఉంటున్న, మట్టి కొంతమేర కూలిపోతే రేకులు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నా. ఇది తప్ప నాకు ఎక్కడ కూడా సెంటు భూమి లేదు. అయినా నాకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదు. మా ఊర్లో అత్యంత పేదల్లో నేనొక్కడిని. ఫోటో తీసుకుని వెళ్లారు. ఇల్లు గురించి అడితే ఎవరు సరిగ్గా సమాధానం చెప్పడం లేదు. దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి పుణ్యం కట్టుకోండి.

# ఎల్ ఆర్ ఎస్ తో 200 కోట్ల పైగా ఆదాయం

**హైదరాబాద్, మే 9,పెన్ పవర్:** తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం.. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. అయితే ఇకపై కూడా ప్రజలు ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించవచ్చని.. కాకపోతే రాయితీ వర్తించదని అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో ఎల్ఆర్ఎస్ కింద రూ.218 కోట్ల ఆదాయం సమకూరింది. ఇటీవల పెంచిన మూడు రోజుల గడువు కూడా ముగియడంతో ఇక నుంచి ఎల్ఆర్ఎస్ ఫీజులపై రాయితీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు.ఎల్ఆర్ఎస్ గడువు ముగిసినా సరే.. సమస్యలు మాత్రం అలానే ఉన్నాయి. కొందరు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెండు నెలలు గడిచినా ప్రొసీడింగ్స్ ఇంకా పూర్తి కాలేదు. దాంతో నెలల నుంచి ప్రొసీడింగ్స్ కోసం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందని. అయితే ఉన్నతస్థాయిలో.. హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పటికీ ఎల్1 అనుమతుల్లో జాప్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.ఎల్ఆర్ఎస్ ప్రారంభమైనప్పటి నుంచి గడువు ముగిసే వరకు హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 70 వేల మందిపైనే రుసుము చెల్లించగా...కేవలం 4 వేల వరకు మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేశారు. రుసుము చెల్లించిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తొలుత క్షేత్రస్థాయిలో (ఎల్1 క్లియరెన్స్) పరిశీలిస్తారు.ప్రారంభంలో రెవెన్యూ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ నుంచి ఏఈ, తర్వాత హెచ్ఎండీఏ నుంచి జేపీవో లేదా ఏపీవో పరిశీలించి నివేదికను అనుమతులకు పంపిస్తారు. అయితే ఇప్పటికే ఎల్1 తనిఖీలు పూర్తయినా.. ప్రొసీడింగ్స్ ముందుకు కదలడం లేదు. ఇందు కోసం చాలామంది హెచ్ఎండీఏ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఫీజు చెల్లించిన వారందరికీ నెల రోజుల్లో ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.వాస్తవానికి ఎల్ఆర్ఎస్ గడువు.. మార్చి 31తో ముగిసింది. అయితే అప్పటికి కూడా చాలా మంది ఎల్ఆర్ఎస్ చేయించుకోకపోవడంతో ప్రభుత్వం మరో గడువు ఇచ్చింది. ఏప్రిల్ 30 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పెంచారు. మేనెల ప్రారంభం నాటికి గడువు ముగిసినా.. ఇంకా కొంతమంది మిగిలే ఉన్నారు. అందుకే.. ప్రభుత్వం మరో 3 రోజులు ఛాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చేయించుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు గడువు ముగియడంతో.. రాయితీ వర్తించదు.ప్రభుత్వం అధికారికంగా లేని లేఅవుట్లను అధికారికంగా మార్చేందుకు తెచ్చిన స్కీమే ఎల్ఆర్ఎస్. అలాంటి భూములు ఉన్నవారు.. ఆ భూములకు పక్కా లెక్కలు రాయించుకొని, వాటిని చట్టబద్ధంగా పొందుతారు. అలా పొందేందుకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే.. అనగా 2020లో ఈ ఎల్ఆర్ఎస్ స్కీమ్ వచ్చింది.

## నెలకు 4 కోట్ల అద్దె...

**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:** తాజాగా.. టాప్ ఐటీ సేవల సంస్థల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హైదరాబాద్ నగరంలో ఓ కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకుంది. నానక్‌రామ్‌గూడ రాజపుష్ప పారడిగ్మ్‌లో ఏకంగా 10 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని టీసీఎస్ 15 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుంది. అయితే ఆఫీస్ స్పేస్ నెలవారీ అద్దె తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఈ స్థలం కోసం టీసీఎస్ నెలకు రూ. 4.37 కోట్ల అద్దె చెల్లించనుంది. అంతేకాకుండా, ఆరు నెలల అద్దెకు సమానమైన రూ. 26.2 కోట్లను సెక్యూరిటీ డిపాజిట్‌గా ముందే చెల్లించింది. మొత్తం ఏడాది కాలానికి 52.44 కోట్లు అద్దె రూపంలో చెల్లించనుంది. రెంటల్ అగ్రిమెంట్ ప్రకారం.. ప్రతి ఏడాది 12 శాతం చొప్పున అద్దె పెరుగుదల ఉంటుంది.ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయిన రాజపుష్ప గ్రూప్ అభివృద్ధి చేసిన రాజపుష్ప పారడిగ్మ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నడిబొడ్డున ఈ కమర్షియల్ బిల్డింగ్ నిర్మించింది. 2022లో నిర్మాణం పూర్తయిన ఈ భవనంలో 19 అంతస్తులు ఉన్నాయి. ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ కోర్ట్, గ్రీనరీ, జిమ్, ఏటీఎం వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించారు. ఈ భవనం సమీపంలోనే విప్రో, ఐసీఐసీఐ, బ్రాడ్‌రిడ్జ్, ఇన్ఫోసిస్ వంటి ప్రముఖ కార్పొరేట్ సంస్థలు కూడా ఉన్నాయి. దీంతో ఈ భవనాన్ని భారీ ఎత్తున అద్దె చెల్లించి టీసీఎస్ కంపెనీ లీజుకు తీసుకుంది. ప్రస్తుతం ఈ లీజు వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్ అయింది. నెలవారీ అద్దె అన్ని కోట్లా అని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు.కాగా, హైదరాబాద్ నగరంలో ఐటీ, రియల్ ఎస్టేట్ రంగాలు ఒకదానికొకటి పోటీ పడుతూ నగర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచుతున్నాయి. నగరంలో ఐటీ రంగం విస్తరిస్తున్న కొద్దీ రియల్ ఎస్టేట్ రంగానికి కూడా డిమాండ్ పెరుగుతుంది. ఈ పరిణామాల కారణంగా నగరంలో ఊహించిన దానికంటే వేగంగా అభివృద్ధి చెందుతోంది.

## గాయపడిన వృద్ధురాలకు సహాయం అందించి...మానవత్వం చాటుకున్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము....

**రోడ్డు ప్రమాద బాధితురాలిని తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు...**

**ఆస్పత్రికి వెళ్లి ప్రమాద బాధిత వృద్ధురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే రాము**

**గుడివాడ 09పెన్ పవర్:** రోడ్డు ప్రమాద బాధిత వృద్ధురాలిని తన వాహనం ద్వారా ఆసుపత్రికి పంపించి... వేగంగా వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకొని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మానవత్వం చాటుకున్నారు. గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరులో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో వాహనంపై ఉన్న నందివాడ మండలం పెదలింగాల గ్రామానికి చెందిన అచ్చమ్మ అనే వృద్ధురాలు కింద పడిపోయి, గాయాలతో బాధపడుతుంది. గుడ్లవల్లేరు మండలం విన్నకోటలో ట్రాక్టర్ ప్రమాద బాధితులను పరామర్శించేందుకు అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..... ప్రమాదాన్ని చూసి, గాయపడిన వృద్ధురాలు పరిస్థితిని గమనించి తన వ్యక్తిగత సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో హుటాహుటిన వృద్ధురాలు అచ్చమ్మను ఆయన కారులో గుడివాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద బాధితురాలికి వేగంగా సహాయం అందేలా ఎమ్మెల్యే రాము ఆసుపత్రి డాక్టర్లకు ఫోన్ చేసి చర్యలు తీసుకున్నారు. విన్నకోట పర్యటన ముగించుకున్న అనంతరం గుడివాడలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వృద్ధురాలు అచ్చమ్మను ఎమ్మెల్యే రాము పరామర్శించారు.వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.వృద్ధురాలు ప్రాణాలు కాపాడేందుకు ఎమ్మెల్యే రాము చేసిన సహకారానికి అచ్చమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అంబులెన్స్ వచ్చేవరకు వేచి ఉంటే కొంత ఆలస్యం అయ్యి అచ్చమ్మ పరిస్థితి మరింత విషయం అయ్యేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.అడక్కుండానే సహాయం అందించిన ఎమ్మెల్యేకు అచ్చమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. అచ్చమ్మకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు

## సీపీ బ్రౌన్ గ్రంథాలయ భవనం నిర్మించండి

**గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్ విజ్ఞప్తి**

**కడప:పెన్ పవర్:**కడపలో ప్రాముఖ్యత కలిగిన సీపీ బ్రౌన్ గ్రంథాలయ భవనం నిర్మించమని ఆ గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. సీపీ బ్రౌన్ గ్రంథాలయ అదనపు భవన నిర్మాణం కోసం కొందరు న్యాయమూర్తుల చొరవ వల్ల గత ప్రభుత్వం 2023లో రూ.3-60 కోట్ల నిధులు విడుదల చేసింది. 2024 జనవరిలో నిర్మాణ పనులు చేయడానికి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (%ఞాజఏ×ఙజ%)కు అనుమతి ఇచ్చింది. టెండర్లు పూర్తయ్యాయి. కాంట్రాక్టర్‌ని కూడా ఎంపిక చేశారు. కాంట్రాక్టర్ నిర్మాణ సామాగ్రి కూడా సిద్ధం చేసుకున్నారు. పనులు చేయడానికి సిద్ధమై ఏప్రిల్ 29న భూమి పూజ, శంకు స్థాపనకు సిద్ధమై, శిలా ఫలకం, ఆహ్వాన పత్రికల పంపిణీ అన్నీ పూర్తి అయ్యాయి. చివరి క్షణంలో ప్రధాన మంత్రి మోదీ పర్యటన కార్యక్రమం వల్ల భూమి పూజ కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఎప్పుడు అన్నది తెలియని పరిస్థితి. ఈ పనులను ఎప్పుడు మొదలు పెడతారో తెలియదంలేదు. ఆలస్యం అయితే, నిర్మాణ వ్యయం పెరిగిపోతుంది. వానల వల్ల పనులు కూడా జరగవు. ఈ విషయాన్ని పరిశీలించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కడప జిల్లా కలెక్టర్, సీపీ బ్రౌన్ గ్రంథాలయ ప్రధాన పోషకులు డాక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను జానమద్ది విజయ భాస్కర్ కోరుతున్నారు. ఈ గ్రంథాలయం ఇది తెలుగు భాషాభిమానుల ఆస్తిగా ఆయన పేర్కొన్నారు.

## ఆర్ అండ్ బీకి సచివాలయాల అసిస్టెంట్ ఇంజినీర్లు

సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని 304 మంది అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ)లను రోడ్లు, భవనాల శాఖ (%ఽఙ%) ఉపయోగించుకోవడానికి సీఎం చంద్రబాబు అనుమతించారు. రూ.3200 కోట్లతో రహదారి విస్తరణ, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టనున్న నేపథ్యంలో ఇంజినీర్ల కొరత తీవ్రంగా ఉందని ఉన్నతాధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు.

## పెళ్లి ట్రాక్టర్ బోల్తా.. ఇద్దరు మృతి

**గుడివాడ:పెన్ పవర్:** గుడ్లవల్లేరు మండలం విన్నకోటలో విషాదం నెలకొంది. పెళ్లి ట్రాక్టర్ బోల్తా ఇద్దరు బాలురు మృతి చెందారు. ఘటనలో మరో ఐదుగురికి గాయాలు అయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా వుంది. నందివాడ మండలం గాజులపాడులో జరిగిన వివాహ వేడుక ముగించుకొని 20 మందితో తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. డ్రైవర్ జేబులో సెల్ఫోన్ తీసేందుకు ప్రయత్నిస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పింది. ప్రమాదంలో ముత్యాల అరుణ్(16), కనకవల్లి అభిషేక్(15) మృతి చెందారు. గుడ్లవల్లేరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాశ్మీర్ లో డ్రోన్ల హల్ చల్



**జమ్మూ: పెన్ పవర్:**భారత్–పాక్ మధ్య యుద్ధవాతావరణం తారాస్థాయికి చేరుకుంది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ తీసుకున్న చర్యతో కేంద్రం అప్రమత్తమైంది. సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ఠమైన జాగ్రత్త చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్ వాసి మాట్లాడుతూ.. 'రాత్రి తినే సమయంలో కొన్ని పేలుళ్ల శబ్దం వినిపించాయి. శుక్రవారం తెల్లవారుజామున మళ్లీ పేలుడు శబ్దం వినిపించింది. గాల్లో డ్రోన్లు ఎగురుతూనే ఉన్నాయి. మన ఆర్మీ బాగా పని చేస్తోంది.' అని అన్నారు.

## బంగారం దుకాణంలో చోరీ

**నల్గోండ: పెన్ పవర్:** నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలోని గోల్డ్ షాప్ తాళాలు పగలకొట్టి చోరీకి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది.అర్ధరాత్రి షాప్ లోకి ప్రవేశించిన దొంగలు సుమారు 30 తులాల బంగారాన్ని దోచుకున్నారు.ఉదయాన్నే షాప్ కి వచ్చిన యజమాని బ్రహ్మయ్య తాళాలు పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న వాడపల్లి పోలీసులు షాపును పరిశీలించి క్లూస్ టీమ్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యుద్ధభూమిలో జవాను మురళి నాయక్ వీరమరణం

### సంతాపం వ్యక్తం చేసిన మంత్రి లోకేష్


**తాడేపల్లి: పెన్ పవర్:**అపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని మంత్రి అన్నారు. . శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కళ్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని అన్నారు.

### విశాఖ తీర ప్రాంతంలో అగ్ని ప్రమాదం

## పచ్చదననీ హరిస్తున్న అగ్ని

రుషికొండ సమీపంలో ఉన్న రామానాయుడు స్టూడియో ఎదురుగా సముద్ర తీరం ని ఆనుకొని ఉన్న తాటి చెట్ల మధ్య చెలరేగిన మంటలు. అగ్ని ప్రమాదంలో సుమారు 30 చెట్లు వరకు ఖాళీ బూడిదైనవి సంఘటన స్థలానికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్న ఫైర్ సిబ్బంది ఈ అగ్ని ప్రమాదం సహజంగానే జరిగిందా? లేదా మనుషుల నిర్లక్ష్యం వల్ల జరిగిందా అనేది తెలియాల్సిఉంది

## మురళి నాయక్ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం



**తాడేపల్లి: పెన్ పవర్:** దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు.

### జోహార్ మురళీనాయక్

**అమరావతి: పెన్ పవర్:** పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన జవాను మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర వేదనను కల్గించిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం. పాకిస్తాన్ తో యుద్ధంలో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు బిగ్ సెల్యూట్. మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. మురళీ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు.

## జెడ్ ప్లస్ భద్రత కోసం హైకోర్టుకు జగన్



**విజయవాడ: పెన్ పవర్:** తనకు జెడ్ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించేలా కేంద్ర హోం శాఖను ఆదేశించాలంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. తనకున్న ప్రాణహానిని తాజాగా, స్వతంత్రంగా మదింపుచేసి భద్రతను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తిగత భద్రతాధికారులు, జామర్లు, ఇల్లు, కార్యాలయం వద్ద భద్రత, పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చాలని లేదా సొంత వాహనాన్ని వినియోగించుకొనేందుకు అనుమతిచ్చేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ వ్యాజ్యంపై శుక్రవారం విచారణ జరుగనుంది.


# పాకిస్తాన్ ప్రధాని పరార్...?




**ఇస్లామాబాద్, మే 9, పెన్ పవర్:** భారత్ దెబ్బకు పాకిస్థాన్ చేతులు ఎత్తేసింది. ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్ తుక్కుతుక్కు అయినట్టు సమాచారం. ఈ దాడులను తట్టుకోలేక భారత్‌ను ఎదుర్కోలేక పాకిస్థాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ దేశం విడిచి పోరిపోవడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం. ప్రత్యేక చార్టెడ్ ఫ్లైట్‌లో దేశం విడిచి వెళ్లిపోయేందుకు ఆయనకు సహాయక సిబ్బంది హెల్ప్ చేస్తున్నట్టు పాకిస్థాన్ నుంచి వార్తలు వస్తున్నాయి. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్‌లలో పాకిస్తాన్ చేసిన క్షిపణి, డ్రోన్ దాడులను భారతదేశం భగ్నం చేసింది. దీని తరువాత, భారతదేశం కూడా ప్రతీకారం తీర్చుకునేందుకు లాహోర్, కరాచీతో సహా అనేక ప్రదేశాలలో డ్రోన్ దాడులను నిర్వహించింది. భారతదేశ ప్రతీకార చర్యతో భయపడి %ూూఖ% మరోసారి అబద్ధాలు చెప్పింది.ఇస్లామాబాద్‌లో, పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, పాకిస్తాన్ పఠాన్‌కోట్, జైసల్మేర్, శ్రీనగర్‌లపై దాడి చేసిందని ఆరోపిస్తూ భారత మీడియా ప్రచారం చేసిన నిరాధారమైన, బాధ్యతారహిత ఆరోపణలను పాకిస్తాన్ ప్రభుత్వం పూర్తిగా తిరస్కరిస్తోందన్నారు. ఈ వాదనలు పూర్తిగా నిరాధారమైనవి, రాజకీయంగా ప్రేరేపితమైనవిగా చెబుతోంది. పాకిస్తాన్‌ను కించపరిచే లక్ష్యంతో నిరాధారమైన ప్రచార చేస్తున్నారని ఆరోపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు భారతదేశాన్ని ఒప్పించి సంయమనం పాటించేలా సలహా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఎటువంటి విశ్వసనీయ దర్యాప్తు లేకుండా పాకిస్తాన్‌పై పదేపదే ఆరోపణలు చేయడం దురాక్రమణకు ఒక సాకు మాత్రమేనని అంటోంది. తమ ప్రాంతాన్ని మరింత అస్థిరపరచడానికి ఉద్దేశపూర్వక వ్యూహాన్ని పన్నుతున్నట్టు ఆరోపిస్తోంది. ఇటువంటి చర్యలు శాంతికి, ముప్పు కలిగించడమే కాకుండా, రాజకీయ, సైనిక ప్రయోజనాల కోసం తప్పుడు సమాచారాన్ని ఉపయోగించుకోవాలనే కోరికను కూడా ప్రతిబింబిస్తాయి అని ఏడుస్తోంది. ఈ ప్రమాదకరమైన ప్రవర్తనపై అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలని, భారతదేశం సంయమనం పాటించి బాధ్యత వహించాలని కోరుతున్నామని పాకిస్తాన్ తెలిపింది. తప్పుడు సాకుతో ఏదైనా

చేస్తే పూర్తి సన్నద్ధతతో ఎదుర్కొంటామని గాంభీర్యానికి పోతోంది. పాకిస్తాన్ అప్రమత్తంగా ఉందని, శాంతికి కట్టుబడి ఉందని, కానీ రెచ్చగొట్టడానికి, బెదిరించడానికి లేదా తప్పుదారి పట్టించడానికి చేసే ప్రయత్నాలకు భయపడదని ఆయన అన్నారు. దురాక్రమణ చర్యలకు ప్రతిస్పందించే హక్కు పాకిస్తాన్‌కు ఉందని ఈ ఆరోపణలను తీవ్రంగా తిరస్కరించామమన్నారు.

# 13 న చార్మినార్ లో హెరిటేజ్ వాక్



**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:**
తెలంగాణలో మిస్ వరల్డ్ 2025 పోటీల నిర్వహణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా హైదర్బాబాద్ బ్రాండ్ వ్యాల్యూ ఓ రేంజ్ లో పెరుగనుందని రాష్ట్ర ప్రభుత్వం కోటి ఆశలు పెట్టుకుంది. ఈ క్రమంలో ప్రపందేశాల దృష్టి భాగ్యనగరంవైపు మళ్లించేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకెళుతోంది. తాజాగా హైదరాబాద్ ఓల్డ్ సిటీ రోడ్లపై మిస్ వరల్డ్ ప్రతినిధి బృందం హెరిటేజ్ వాక్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్ లో భాగంగా ఈ నెల13 న సాయంత్రం హైదరాబాద్ నగరంలోని చార్మినార్ , లాడ్ బజార్ లతోపాటు ఇక్కడ సాంస్కృతిక వైభవాన్ని,వైవిధ్యాన్ని చారిత్రక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేసేలా హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నారు. లాడ్ బజార్ లో మిస్ వరల్డ్ ప్రతినిధులు స్థానిక కళాకారులతో మాట్లాడనున్నారు. 120 దేశాల మిస్ వరల్డ్ ప్రతినిధులు హాజరయ్యే ఈ హెరిటేజ్ వాక్ ను 150 కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ ఈవెంట్ ను లైవ్ లో చూసేందుకు ఈవెంట్ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను తెలంగాణకు ఆకర్షించేలా ప్రణాళిలు సిద్ధం చేసింది.చారిత్రక చార్మినార్ కట్టడం, లాడ్ బజార్ ప్రత్యేకతలను మిస్ వరల్డ్ ప్రతినిధులు వివరించి వరల్డ్ టూరిస్ట్ డెస్టినేషన్ స్పాట్ గా ప్రమోట్ చేయనున్నారు.నిజాం పాలనలో వెలసిన లాడ్ బజార్ కు 400 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. బాంగిల్స్ రాజధానిగా ఈ ప్రాంతం తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. రంగురంగుల పేర్లు, మణులు, జరీ పనితో కూడిన సాంప్రదాయిక గాజులు ఇక్కడ అదనపు ఆకర్షణగా చెప్పవచ్చు. ప్రతీ ఏటా పెళ్లిళ్ల సీజన్ లో ఈ లాడ్ బజార్ లో ఇసుకవేస్తే రాలనంతగా జనం పోటెత్తుతారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ నాణ్యమైన ముత్యాలు, నగలు సరసమైన ధరల్లో లభిస్తాయి. ఈ బజార్ కు హస్తకళా హబ్ గా కూడా పేరుంది. చిత్రకళ, నకాశీ పని, ఇస్లామిక్ ఆర్ట్ వంటి సాంప్రదాయిక హస్త, శిల్పకళ వస్తువులు ఇక్కడ లభిస్తాయి. లాడ్ బజార్ వీధుల్లో అత్తర్ సువాసనలు ఓ అద్భుతం, ఖురాన్ ప్రతులు, సాంస్కృతిక వస్తువులతో ఇది ఇస్లామిక్ ఆర్ట్ కి ప్రతీకగా నిలిచింది. ఓల్డ్ సిటీ యొక్క ఇటుకల రోడ్లు, సజీవమైన దుకాణాలు, సాంస్కృతిక ఆనవాళ్లు ప్రతి ఒక్కరినీ మంత్రముగ్దులను ముగ్ధులను చేస్తాయి.1591లో కుతుబ్ షాహీ రాజు ముహమ్మద్ కులీ కుతుబ్ షా నిర్మించిన చార్మినార్, హైదరాబాద్ సాంస్కృతిక గర్వాన్ని ప్రతిబింబిస్తుంది. నాలుగు మినార్లతో కూడిన ఈ స్మారకం ఇండో–ఇస్లామిక్ డిజైన్ కు నిదర్శనం. ప్లేగు నివారణ తర్వాత నగర స్థాపనకు గుర్తుగా నిర్మించబడింది. 56 మీటర్ల ఎత్తు, 45 మీటర్ల వెడల్పుతో ఇది హైదరాబాద్ కు "హార్ట్" గా ఉంది. మినార్లపై నుండి చూస్తే ఓల్డ్ సిటీ వీధులు, మక్కా మసీదు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయి.ఇది నిజాం కాలం నుండి నేటి వరకు హైదరాబాద్ కు తిరుగులేని ఐకాన్ గా నిలిచింది. చార్మినార్ వీధుల్లో 120 దేశ్శాలకు పైగా మిస్ వరల్డ్ ప్రతినిధులు హెరిటేజ్ వాక్ నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సాధారణ రోజుల్లో సైతం సమస్యాత్మక ప్రాంతం కావడం, అందులోనూ ప్రస్తుతం ఇండియా,పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న నేధపథ్యంలో ఓల్డ్ సిటీ హెరిటేజ్ వాక్ పై తెలంగాణ పోలీసుశాఖ ప్రత్యేక దృష్టిసారించింది.ఇప్పటికే హైదరాబాద్ కు ఉగ్రవాదుల నుండి దాడుల ముప్పు పొంచి ఉండటంతో , ఢ్రేడా వస్తే ప్రపంచ దేశాల ముందు హైదరాబాద్ తోపాటు దేశ ఖ్యాతి దెబ్బతినే అవకాశం ఉండటంతో ప్రభుత్వం హెరిటేజ్ వాక్ ను సీరియస్ గా తీసుకుంది. మిస్ వరల్డ్ ప్రతినిధులు వాక్ చేసే ప్రాంతాన్ని ఇప్పటి నుండి పోలీసులు క్షున్నంగా పరిశీలిస్తున్నారు. కొత్త వ్యక్తుల రాకపోకలపై నిఘాపెట్టారు. హెరిటేజ్ వాక్ కు 24 గంటల ముందునుండే భద్రతా బలగాలు హెరటేజ్ వాక్ జరిగే ప్రాంతాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకోనున్నాయి. మొత్తంగా ఓల్డ్ సిటీలో 120దేశాల ప్రతినిధులు వాక్ ఉత్కంఠగా మారింది.

# స్లీపర్ సెల్స్‌పై డేగ కన్ను

**హైదరాబాద్, మే 9, పెన్ పవర్:**
ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా? నిఘా వర్గాల హెచ్చరికలతో స్లీపర్ సెల్స్‌పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయా? గత అనుభవాల దృష్ట్యా స్లీపర్ సెల్స్‌పై హైదరాబాద్ పోలీసు యంత్రాంగం డేగ కన్నేస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు.. యుద్ధ సంకేతాలతో భాగ్యనగరం పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ అలెర్ట్ చేశారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా తెలుగు రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయిపహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరికల జారీ చేశాయి. దాంతో.. కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయాలని, బలగాలు అప్రమత్తంగా ఆదేశించింది. ఈ క్రమంలోనే.. దేశంలో అలెర్ట్ కొనసాగుతోంది. పహల్గామ్‌లో ముష్కర కర్కశకాండ వెనుక లోకల్ స్లీపర్‌సెల్స్ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్లీపర్ సెల్స్ హెల్ప్ లేకుండా ఇలాంటి దాడి చేయడం అసాధ్యమని భద్రతా వర్గాలు కూడా భావిస్తున్నాయి.అందుకు అనుగుణంగానే.. ఉగ్రవాదులు.. వారికి సహకరించినవారి ఇళ్లపై భారత ఆర్మీ ఇప్పటికే ఉక్కుపాదం మోపింది. ఇప్పుడు ఏకంగా.. ఆపరేషన్ సింధూర్‌తో లోని ఐదు ఉగ్ర స్థావరాల తోపాటు పాకిస్తాన్‌లోని నాలుగు టెర్రర్ క్యాంపులపై ఎయిర్ స్ట్రైక్ చేసి పాక్ ఉగ్రమూకల పీచమణిచింది. అయితే, గతంలో దేశంలో ఎక్కడ ఉగ్ర కుట్రలు బయటపడ్డా వాటికి సంబంధించిన లింకులు హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్‌కు కనెక్ట్ అయిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.ఒకవైపు మిస్ వరల్డ్ పోటీలు.. మరోవైపు వార్ ఇండికేషన్స్‌తో హైదరాబాద్‌పై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఆపరేషన్ సింధూర్, అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సమీక్ష చేశారు. తెలంగాణలో భద్రత కట్టుదిట్టం చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రధానంగా.. ఎయిర్‌పోర్ట్‌లు, విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రత పెంచాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా నిఘా వ్యవస్థ పటిష్టానికి ఆదేశించారు. కేంద్ర రక్షణ రంగ సంస్థల దగ్గర మరింత భద్రత పెంచాలన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన టూరిస్టులకు తగిన రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు.అలాగే.. అత్యవసర పరిస్థితి ఎదురైతే నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా ఆహార నిల్వలు తగినంత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెడికేటెడ్ మానిటరింగ్‌తో ఎప్పటికప్పుడు రిపోర్ట్‌లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తక్షణ నిర్ణయాలకు వీలుగా 24/7 అందుబాటులో అందుబాటులో ఉంటామని సీఎం, డిప్యూటీ సీఎం తెలిపారు. అటు.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిఘా వ్యవస్థ పనితీరును సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మరోవైపు.. ఆపరేషన్ సింధూర్ తర్వాత పరిస్థితులు, సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వివిధ శాఖల ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. విశాఖలోని తూర్పు నౌకాదళ కమాండ్ పరిధితో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న కీలకమైన రక్షణ రంగ సంస్థల దగ్గర భద్రత, తీరప్రాంత రక్షణపైనా చర్చించారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కునేలా అన్ని స్థాయిల్లోనూ అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వాల సన్నద్ధతపై కేంద్రం చేసిన సూచనలను పూర్తిగా అమలు చేయాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల్లో భద్రతపై ప్రధానంగా దృష్టి పెట్టాలని మెరైన్ పోలీసులను ఆదేశించారు. నౌకాదళం, కోస్ట్‌గార్డు ఇతర రక్షణ దళాలతో సమాచారం పంచుకోవాలన్నారు. తిరుమల లాంటి ప్రదేశాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.మొత్తంగా.. భారత్–పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో ఏపీ, తెలంగాణ అలెర్ట్ అయ్యాయి. రాబోయే ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేలా అన్ని శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నాయి. అందులోనూ.. గత అనుభవాల దృష్ట్యా హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్ యాక్టీవ్‌పై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టడం ఆసక్తి రేపుతోంది.

# ఇక సీరియస్ యాక్షన్



**విజయవాడ, మే 9, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేడు తరచూ ఒకే మాట చెబుతున్నారు. తాను మారానని అంటున్నారు. అంటే గతంలో తాను చేసిన తప్పులేమిటో ఆయన అర్థం చేసుకునట్లే ఉంది. ఎందుకంటే మారానంటూ ఆయన ఏ నేతలతో సమావేశమైనా ఇదేరకమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. నేతలకు దూరంగా ఉండటం, కార్యకర్తలతో టచ్ మీ నాట్ అంటూ వ్యవహరించడంతో పాటు ప్రజలకు కూడా దూరమై కేవలం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయానికే ఆయన అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పనిచేశారు. అప్పుడు ఎవరి మాట చెవికెక్కించుకోలేదు. అధికారులను చుట్టూపెట్టుకుని వారు ఆడినట్లే ఆడారు. దాని ఫలితంగానే దారుణమైన ఓటమిని చవి చూడాల్సి వచ్చింది.దీంతో పాటు చుట్టూ కోటరీ కూడా జగన్ ఓటమికి కారణమయింది. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు జగన్ దృష్టికి వారు తీసుకెళ్లలేదు. అంతేకాదు.. జగన్ ఏం చెప్పినా దానికి ఊ కొట్టడమే తప్పించి అలా కాదు.. ఇలా చేస్తే బాగుంటుందన్న సలహాలు, సూచనలు చేసిన వారు కూడా లేరు. అసలు జగన్ వింటారని అనుకోలేం కానీ కానీ కనీసం ఆ ప్రయత్నం చేసిన నేతలు కూడా లేరు. అధికారంలో ఉన్నప్పుడు ఆ వ్యవహారం నడిచింది. అయితే అధికారం కోల్పోయిన తర్వాత తాను ఏం తప్పులు చేశారో ఇప్పుడు అర్థమవుతుంది. తాను తీసుకున్న నిర్ణయాలతో ఎంత మంది బాధపడ్డారు.. తన విజయం కోసం పనిచేసిన వారే ఆర్థికంగా నష్టపోయారన్న విషయం జగన్ కు ఇప్పటి కాని తెలిసి రాలేదుదీంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను భారీ స్థాయిలో అమలు చేసినా ప్రజలు గెలిపించకపోవడానికి అనేక కారణాలున్నాయి. నలభై శాతం ఓట్లు వచ్చాయని, మూడు పార్టీలు కలవడంతోనే కూటమి గెలిచిందని నచ్చ చెప్పుకున్నప్పటికీ నాడు తాను చేసిన పనుల కారణంగానే పది శాతం ఓట్లు పూర్తిగా దూరమయ్యాయన్నది అర్థమయింది. ప్రధానంగా మధ్యతరగతి, కొన్ని సామాజికవర్గాల వారిని జగన్ కావాలని దూరం చేసుకున్నారు. ఇక అనేక చోట్ల వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు నేతలు భూ కబ్జాలకు పాల్పడుతున్నా పట్టించుకోలేదు. ఒకటి రెండు ఫిర్యాదులు వచ్చినా భూ కబ్జాలు చేసిన వారిని వెనకేసుకు వచ్చారు. దీంతో తమఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్న అభద్రత నెలకొంది.మరొక వైపు వాలంటీర్లు దారుణంగా పార్టీని దెబ్బతీశారు. తాజాగా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ కూడా వాలంటీర్ల వల్లనే తాము ఓడిపోయామని చెప్పారంటే జగన్ కు అర్థం కాకుండా ఉంటుందా? వాలంటీర్లే అన్నీ పనులు చేస్తుంటే కార్యకర్తలతో ప్రజలకు పనిలేకుండా పోయింది. ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. దీంతో మరొకసారి తాను గెలుద్దామని అనుకుంటే.. వాలంటీర్లు కూడా ఎన్నికల్లో సహకరించకుండా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. దీంతో ఓటర్లు చంద్రబాబు ఇచ్చిన హామీలకు అటు వెళ్లిపోయారు. ఇప్పుడు జగన్ మారారంటున్నారు. అధికారంలోకి వస్తే తాను కార్యకర్తలకు పెద్దపీట వేస్తానని చెబుతున్నారు. వారికి ప్రాధాన్యత ఇస్తానని అంటున్నారు. అదే సమయంలో తనను నమ్ముకున్న వారికి అన్యాయం చేయనని పదే పదే చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది భవిష్యత్ సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# ఉభయగోదావరి జిల్లాలే లక్ష్యంగా పావులు

**కాకినాడ, మే 9, పెన్ పవర్:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీనివచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు.ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరిజిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలోతప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2029 ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాలే కీలకమని భావిస్తున్నారు. అందుకే అక్కడ ప్లీనరీ నిర్వహించాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు.గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతంపై దృష్టి పెట్టారు జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. 2029లో కూటమి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని జగన్మోహన్ రెడ్డి తేల్చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేసులకు భయపడితే రాజకీయం చేయలేమని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీని పూర్తిగా బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని పార్టీ నేతలకు ఆదేశించారు. 2027 నుంచి పాదయాత్ర 2.0 ప్రారంభిస్తానని కూడా ప్రకటించారు. పార్లమెంటరీ పరిశీలకులు జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకాల్లో ఆయా జిల్లా అధ్యక్షులతో కలిసి పని చేయాలని కూడా సూచించారు.2019 ఎన్నికలకు ముందు ఉన్న వాతావరణం క్రియేట్ చేయాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. ఒకవైపు పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై.. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని చూస్తున్నారు. అదే సమయంలో ప్రజల్లో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను వైయస్సార్ కాంగ్రెస్ వైపు టర్న్ చేయాలని భావిస్తున్నారు. మరోవైపు చంద్రబాబు విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. క్యాడర్ కూడా నా దగ్గర నుంచి చంద్రబాబు తరహా రాజకీయాలు ఆశిస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై భిన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# మద్యం స్కాం... అందరూ ఇరుక్కున్నట్టేనా



**గుంటూరు, మే 9, పెన్ పవర్:**
ఏపీ మద్యం కుంభకోణంలోకీలక పరిణామం. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభకోణం జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తేల్చింది. రూ.3200 కోట్ల లిక్కర్ స్కాం జరిగినట్లు నిర్ధారించింది. కీలక అరెస్టులను సైతం పూర్తి చేసింది. త్వరలో ఎలక వ్యక్తిని అరెస్టు చేస్తారని ప్రచారం జరిగింది. ఇలాంటి సమయంలో ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. మనీలాండరింగ్ చట్టం కింద దర్యాప్తు చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్ట్ సిద్ధమవుతోంది. ఇప్పటివరకు జరిగిన విచారణలో తేలిన అంశాలు, ఆధారాలు తమకు ఇవ్వాలంటూ సిట్ ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది.విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైన సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా మద్యం కుంభకోణానికి సంబంధించి సమగ్ర దర్యాప్తు ఈ బృందం చేస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డి అరెస్టు తర్వాత ఈ మొత్తం కుంభకోణం పై ఒక నిర్ధారణకు వచ్చింది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఈ తరుణంలో ఈడి ఎంట్రీ ఇచ్చింది. మొత్తం వివరాలను తమకు ఇవ్వాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కోరినట్లు తెలుస్తోంది. సిట్ అధిపతిగా ఉన్న విజయవాడ కమిషనర్ కు లేఖ రాసినట్లు సమాచారం. దీంతో త్వరలో ఈ వివరాలను వీడితో కూడా పంచుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సిద్ధమవుతోంది. సిట్ నుంచి వివరాలు రాగానే ఈడి ఈ కేసును మనీ లాండరింగ్ చట్టం కింద నమోదు చేసి దర్యాప్తు చేయనుంది.కూటమి( అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం కుంభకోణం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సిఐడి దర్యాప్తు చేసింది. ప్రాథమిక వివరాలను వెల్లడించింది. అయితే సిఐడి దర్యాప్తు ఒక్కటే చాలదని.. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కూడా అవసరమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొత్తం ప్రాథమిక అంశాలతో పాటు లోతైన విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే ఈడి ఎంట్రీ ఇచ్చింది. నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తో పాటు సీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల వివరాలు కూడా కోరినట్లు తెలుస్తోంది.

ఇప్పటికే సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు మహిళా దిలీప్ కూడా అరెస్టు అయ్యారు. వీరితోపాటు మాజీ సీఎం జగన్కు కార్యదర్శిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, ఓ ఎస్ బీ గా పని చేసిన కృష్ణమోహన్ రెడ్డి, మరో నిందితుడు గోవిందప్ప అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించడంతో అరెస్టు చేసేందుకు సిట్ గాలిస్తోంది.వాస్తవానికి కూటమి ప్రభుత్వం పక్కా ఆధారాలతో వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించింది. కీలక నేత హస్తం ఉందని అనుమానిస్తోంది. పార్లమెంటులో టిడిపి పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ అంశంపైనే మాట్లాడారు. అటు తరువాత కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కలిసి కీలక ఆధారాలు చూపించారు. అప్పటినుంచి మద్యం కుంభకోణం వేగవంతం అయ్యింది. సిట్ దూకుడుగా అడుగులు వేస్తోంది. అరెస్టులు సైతం కొనసాగాయి. ఇప్పుడు మనీ లాండరింగ్ కింద ఈడి ఎంటర్ కావడంతో.. కేసు మరింత బిగిసుకునే పరిస్థితి ఉంది.

## యాక్టివ్ పాలిటిక్స్ కు దూరమేనా...



**విజయవాడ, మే 9, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకోన్నారని తెలిసింది. ఇక దేశ రాజకీయాల వైపు చూస్తున్నారా? కేంద్ర మంత్రిగా వెళ్లాలనుకుంటున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు అదే చెబుతున్నాయి. రానున్న కాలంలో ఇక్కడ జనసేన, టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసినప్పటికీ తాను రాష్ట్ర రాజకీయాల నుంచి దూరంగా ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండే కంటే కేంద్రంలో మంత్రి పదవి తీసుకుని దేశ వ్యాప్తంగా పర్యటిస్తూ ఇటు బీజేపీతో పాటు జనసేనను కూడా బలోపేతం చేయాలని ఆయన భావిస్తున్నారని అంటున్నారు. అందుకోసమే తన సోదరుడు నాగబాబును ఇక్కడి పార్టీని పర్యవేక్షించేందుకు ఎమ్మెల్సీ చేశారంటున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎన్నాళ్లున్నా ఇక ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. పార్టీ అభిమానులు, కాపు సామాజికవర్గం నుంచి తనను ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ అనుభవం ఉన్న చంద్రబాబు ఉన్నసమయంలో తాను ముఖ్యమంత్రి పదవి చేపట్టలేరు. అందుకే పవన్ కల్యాణ్ కూడా తరచూ మరో పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చెబుతున్నారంటున్నారు. చంద్రబాబు ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తాను కేంద్ర మంత్రిగా వెళితే రాష్ట్రానికి కూడా కొంత ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ఇక్కడ తన సోదరుడు నాగబాబును మంత్రిని చేస్తే ఆయన పార్టీతో పాటు కూటమి నేతలకు దగ్గరగా ఉండే అవకాశముంటుందని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవి అంటే ఆరోవేలుగా అందరూ అభివర్ణిస్తారు.మంత్రికి మించి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేకించి ఎటువంటి అధికారాలుండవు. అదే కేంద్ర మంత్రి అయితే ముఖ్యమంత్రి తో సమానమైన హోదా ఉంటుంది. దీంతో పాటు ప్రొటోకాల్ కూడా ఉంటుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం, తనను అభిమానించడం వల్లనే కొంత ప్రాధాన్యత ఇస్తున్నా ఈ పదవి అంటేనే పవన్ కల్యాణ్ కు మొహం మొత్తిందని అంటున్నారు. ఎన్నాళ్లు చేసినా ఉప ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకోవాల్సి వస్తుంది తప్ప ఎదుగుదల ఉండదని, అదే మోదీ కేబినెట్ లోకి వెళితే కొంత ఇమేజ్ కూడా పెరుగుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని సమాచారం. అయితే ఇప్పటికిప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు కు పోటీ చేయాలన్న ఆలోచన చేస్తున్నారని అంటున్నారు.మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకమే ఈ ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అందుకే పవన్ కల్యాణ్ బీజేపీ లైన్ లోకి వెళ్లారంటున్నారు. సనాతన ధర్మం అంటూ ఆయన నినాదాన్నిచేయడం కూడా ఇందులో భాగమేనని చెబుతున్నారు. మరొకవైపు నరేంద్ర మోదీ కూడా తనంటే మంచి అభిప్రాయం ఉంది. మోదీ గుడ్ లుక్స్ లో ఉన్నారు. ఈ సమయంలో మోదీ కేబినెట్ లో మంత్రిగా చేరితే కొంత వెసులుబాటు దొరుకుతుందని, రాష్ట్ర రాజకీయాలకు అవసరమైతే తర్వాత రావచ్చున్న యోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఊపందుకుంది.

## జనాలకు దూరంగా మంత్రులు

**నెల్లూరు, మే 9, పెన్ పవర్:** కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమే యాక్టివ్ గా ఉంటే సరిపోదు. మంత్రివర్గంలోని అందరు సభ్యులు సమిష్టిగా అడుగులు వేస్తేనే కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో గట్టెక్కుతుంది. వన్ మ్యాన్ షో ఇప్పుడు పనికి రాదు. గత ప్రభుత్వంలో జరిగిన లోటు పాట్లు ఈ ప్రభుత్వంలో కంటిన్యూ అవుతున్నాయి. చంద్రబాబు నాయుడు ఏ జిల్లాకు వెళ్లినా అక్కడ పార్టీ నేతలు, కార్యకర్తలతో మాత్రం ఖచ్చితంగా సమావేశమవుతున్నారు. కానీ మంత్రులకు మాత్రం తీరిక లేదు. రిబ్బన్ కట్ చేసి జిల్లాల నుంచి వెనుదిరిగి వస్తున్నారు. దీంతో చంద్రబాబు మంత్రుల విషయంలో గత కొన్ని నెలలు చేస్తున్న హెచ్చరికలు కూడా పనిచేయడం లేదన్నది తెలుగుదేశం పార్టీ లో వినిపిస్తున్న టాక్.అనేక జిల్లాల్లో టీడీపీ నేతల మధ్య వైరం తారా స్థాయికి చేరుకుంది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఎమ్మెల్యేలు కూడా ముఖ్యనేతలను, కార్యకర్తలను కలుపుకుని వెళ్లడం లేదు. ఇసుక, మద్యం వంటి వ్యాపారాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉండి పార్టీ నేతలను, కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై పార్టీ కేంద్ర నాయకత్వానికి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. అనేక చోట్ల గ్రూపులుగా విడిపోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలు కూడా వేర్వేరుగా జరుపుకుంటున్నారు. ఈ విషయం మంత్రుల దృష్టికి వచ్చినా పట్టించుకోవడం లేదు. జిల్లా ఇన్ ఛార్జి మంత్రులు కానీ, ఆ జిల్లాకు చెందిన మంత్రులు కానీ తమకెందుకు వచ్చిందన్న ధోరణిలో ఉన్నారుమరొకవైపు కూటమి నేతల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక జిల్లాల్లో విడివిడిగానే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఎవరి జెండా వారిదే. ఎవరి అజెండా వారిదే. ఈ విషయంలోనూ మంత్రలు పట్టించుకోవడం లేదు. చంద్రబాబు పార్టీ అధినేతగా చిన్న చిన్న విషయాలను సర్దు చాటు చేసే సమయం ఉండదు. వాటిని మంత్రులు దగ్గరుండి సమయం వెచ్చించి కూర్చుని మనసు పెట్టి పని చేస్తే చాలా వరకూ విభేదాలు సమసిపోతాయి. చిన్న చిన్న సమస్యలే అయినా వాటిని పరిష్కరించే వారు లేక మరింత తీవ్రమై గ్యాప్ పెరిగి పార్టీకి నష్టం చేకూర్చే విధంగా తయారవుతున్నాయి. ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా ఉండే అవకాశముంది.మంత్రులకు ఫ్రీ హ్యాండ్ లేదా? అంటే దానికి పార్టీ నాయకత్వం నుంచి ఒకటే సమాధానం వస్తుంది. అసలు సమస్యపై దృష్టి పెడితే కదా? అది తీవ్రమైనదా? లేదా చిన్న సమస్య అని తెలిసేది అని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అసలు ప్రయత్నించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని అంటున్నారు. గతంలోనూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గాలలో పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలే మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ కొంప ముంచాయి. ఇప్పుడు అదే పరిస్థితి టీడీపీలోనూ ఉంది. అందుకే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు ఈ విషయంలో మంత్రులకు క్లాస్ పీకారని చెబుతున్నారు. ఏదైనా పెద్ద సమస్య ఉంటే తన వద్దకు తేవాలని, చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని చెబుతున్నా మంత్రులు చెవికి ఎక్కించుకోవడం లేదు.

## సినీయర్లు రాజకీయ సన్యాసం

**విశాఖపట్టణం, మే 9 పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఓటమి నుంచి చాలా రకాలుగా గుణ పాఠాలు నేర్చుకుంది. ముఖ్యంగా అధినేత జగన్మోహన్ రెడ్డి ఓటమి బాధ నుంచి బయటకు వచ్చారు. పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయంగా కూడా వేగం పెంచుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో ప్రజల మధ్యకు వచ్చి పోరాటం చేయాలని భావిస్తున్నారు. త్వరలో జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్నారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని చూస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పరిశీలకులను నియమించారు. జిల్లా అధ్యక్షులతో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనుబంధ విభాగాలను భర్తీ చేయాలని చూస్తున్నారు. ఇవి కొలిక్కి వచ్చిన తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని వచ్చే ఏడాది జూలైలో నిర్వహించాలని భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జూలై 8న వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఒకరకంగా పార్టీ ప్లీనరీని ఎన్నికల శంఖారావంగా జగన్ భావిస్తున్నారు. అందుకే ఘనంగా నిర్వహించి పార్టీ శ్రేణులతో పాటు ప్రజలకు ఎన్నికల పిలుపు ఇవ్వాలని చూస్తున్నారు. తెలుగుదేశం మహానాడు తరహాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీని నిర్వహించాలని చూస్తున్నారు. తద్వారా 2027 పాదయాత్ర ప్రకటన బహిరంగంగా అక్కడే ఇవ్వాలని భావిస్తున్నారు. 2017లో పాదయాత్ర ప్రకటన ఇలానే ప్లీనరీలో చేశారు.ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లేనరీని ఉభయగోదావరి జిల్లాలో నిర్వహించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాలో భారీ మూల్యం చెల్లించుకుంది. కనీసం ఖాతా తెరవలేదు. టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. జనసేన హవా ఇక్కడ కనిపిస్తోంది. ఇక్కడ ఆ రెండు పార్టీలతో పోలిస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. పైగా వైయస్సార్ కాంగ్రెస్ కీలక నేతలంతా పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ శ్రేణులు సైతం తీవ్ర నిరాశతో ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అక్కడ ప్లీనరీ నిర్వహించడం ద్వారా.. సరికొత్త సంకేతాలు పంపించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారుప్రస్తుతం ఉభయగోదావరి జిల్లాల్లో కూటమి పార్టీల మధ్య సరైన సమన్వయం లేదు. ఒక్క పిఠాపురంలో తప్పించి.. మిగతా నియోజకవర్గాల్లో విభేదాలు కొనసాగుతున్నాయి. దానిని క్యాష్ చేసుకోవడం ద్వారా.. అసంతృప్త నేతలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు తిప్పాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు.

# మీ టికెట్ డబ్బులు మీకు ఇచ్చేస్తాం: ఐపీఎల్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరు దేశాలు పరస్పరం మిస్సైల్, డ్రోన్ దాడులు చేసుకుంటున్నాయి. దీంతో భారత్, పాక్ మధ్య అనధికారికంగా యుద్ధం మొదలైనట్లేనని సంకేతాలు వెలువడుతున్నాయి. భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల ప్రభావం ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్‌పైన కూడా పడింది. ఇరు దేశాల మధ్య భీకర దాడులు జరుగుతోన్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఐపీఎల్?ను వారం రోజుల పాటు వాయిదా వేసింది బీసీసీఐ. ఆటగాళ్ల భద్రత, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు శుక్రవారం (మే 9) బీసీసీఐ స్పష్టం చేసింది. ఐపీఎల్ వాయిదా పడటంతో ముందే టికెట్లు బుక్ చేసుకున్న అభిమానులకు ఆయా ఫ్రాంచైజ్‌లు టికెట్ డబ్బులు రిఫండ్ చేస్తున్నాయి. ఐపీఎల్ షెడ్యూల్ ప్రకారం.. 2025, మే 10న హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్ కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ బీసీసీఐ ఐపీఎల్‌ను నిరవధిక వాయిదా వేయడంతో ఈ మ్యాచ్ రద్దైంది. దీంతో ఇప్పటికే ఈ మ్యాచ్ టికెట్లు బుక్ చేసుకున్న వారిలో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ మేనేజ్మెంట్ కీలక ప్రకటన చేసింది. ఎస్ఆర్‌హెచ్, కేకేఆర్ మ్యాచ్‌కు ఇప్పటి వరకు టికెట్లు బుక్ చేసుకున్న వారికి త్వరలోనే రిఫండ్ చెల్లిస్తామని తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా హైదరాబాద్ టీమ్ యజమాన్యం శుక్రవారం (మే 9) ఒక పోస్ట్ పెట్టింది. "ఉప్పల్ స్టేడియంలో మే 10న జరగనున్న KKR , SRH మ్యాచ్?కి సంబంధించి టికెట్లు బుక్ చేసుకున్న వారికి త్వరలోనే రిఫండ్ వస్తుంది" అని పోస్టులో పేర్కొన్నారు. ఆస్ట్రేలియన్ ప్లేయర్ పాట్ కమ్మిన్స్ నేతృత్వంలో

బరిలోకి దిగిన %ూ=ఎ% ఈ సీజన్?లో ఇప్పటికే ప్లేఆఫ్ పోటీ నుంచి నిష్క్రమించింది. 11 మ్యాచులు ఆడిన హైదరాబాద్ కేవలం మూడింట్లోనే విజయం సాధించి.. ఏడు గేముల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా నిలిచిపోయింది. గత సీజన్లో అద్భుతంగా ఆడి రన్నరప్ గా నిలిచిన హైదరాబాద్ పై ఈ సారి సీజన్ ప్రారంభానికి ముందు భారీ అంచనాలున్నాయి. అంచనాలకు తగ్గట్లుగానే సీజన్ తొలి మ్యాచులోనే హైదరాబాద్ ఐపీఎల్ హిస్టరీలో రెండో హ్యాయెస్ట్ స్కోర్ సాధించి దుమ్మురేపింది. కానీ ఆ తర్వాత నుంచి హైదరాబాద్ పతనం ప్రారంభమైంది. వరుసగా ఐదు మ్యాచుల్లో ఓటమి పాలై.. చెత్త ప్రదర్శన చేసింది.

# దేశం కంటే క్రికెట్ గొప్పది కాదు : వారం రోజులు ఐపీఎల్ వాయిదా అంటున్న బీసీసీఐ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా–పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులలో క్రికెట్ ఫ్యాన్స్ ను ఉద్రూతలూగిస్తూ వస్తున్న ఐపీఎల్ నిర్వహణపై సందిగ్దత నెలకొంది. ఐపీఎల్ రద్దు అవుతందని, లేదా నిరవధిక వాయిదా ఉంటుందనే ఊహాగానాల నడుమ మ్యాచ్ ల నిర్వహణపై బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది. అసలు ఈ ఐపీఎల్ సీజన్ కంటిన్యూ అవుతుందా లేక పూర్తిగా రద్దవుతుందా అనే విషయంపై క్లారిటీ ఇచ్చింది బీసీసీఐ. నిరవధిక వాయిదా అంటూ వస్తున్న వార్తలపై క్లారిటీ ఇచ్చింది BCCI. ఇప్పటికిప్పుడు ఒకే ఒక్క వారం రోజులు మాత్రం మ్యాచులు నిలిపివేస్తున్నామని.. వారం రోజుల తర్వాత అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. దేశం కంటే.. మన దేశ సైనికుల కంటే క్రికెట్ గొప్పది కాదంటూ కూడా స్పష్టం చేసింది బీసీసీఐ. గురువారం (మే 8) అర్థంతరంగా ధర్మశాలలో పంజాబ్ – ఢిల్లీ మ్యాచ్ ను వాయిదా చేసిన బీసీసీఐ చర్చోపచర్చల తర్వాత ఐపీఎల్ పై శుక్రవారం (మే 9) క్లారిటీ ఇచ్చింది. IPL 2025 ను వారం రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఇవాళ (శుక్రవారం మే 9) జరగాల్సిన లక్నో – బెంగళూరు మ్యాచ్ వాయిదా పడింది. "టాటా ఐపీఎల్ 2025 షెడ్యూల్ ను వారం రోజుల పాటువాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ నిర్ణయం తీసుకుంది" అని సెక్రెటరీ దేవజిత్ సైకియా ప్రకటించారు. తదుపరి షెడ్యూల్ ను ఇండియా–పాక్ మధ్య ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఉద్రిక్తతలు తగ్గటం లేదా దీనిపై పూర్తి క్లారిటీ వచ్చిన తర్వాత షెడ్యూల్ ప్రకటిస్తామని చెప్పారు.

ప్రస్తుత పరిస్థితుల్లో క్రికెట్ కంటే దేశమే ముఖ్యమని, ప్రభుత్వానికి, సైనికులకు సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ లో ప్రాణాలకు తెగించి పోరాడిన సైనికుల పక్షాన బీసీసీ నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. క్రికెట్ దేశ ప్రజల ప్యాషన్ అయినప్పటికీ.. దేశ భద్రత, ప్రయోజనాలతో పోల్చినప్పుడు దేశమే ముఖ్యమని పేర్కొన్నారు.

బీసీసీఐ నిర్ణయాన్ని అర్థం చేసుకుని సహకరిస్తున్న బ్రాడ్ కాస్టర్ జియో స్టార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా టైటిల్ స్పాన్సర్ టాటాతో పాటు అసోసియేట్ స్పాన్సర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆగిపోయిన ఐపీఎల్ హిస్టరీ ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ పాకిస్తాన్ యుద్ధ వాతావరణంతో ఐపీఎల్ 18 మిగతా సెషన్ ను వాయిదా వేస్తున్నట్లు బీసీసీ కీలక ప్రకటన చేసింది. ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకుని మిగతా మ్యాచ్ లన్నింటిని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మే 8న ధర్మశాలలో పంజాబ్ ఢిల్లీ మ్యాచ్ అర్థాంతరంగా రద్దు చేసిన బీసీసీఐ మే 9న అత్యవసరంగా సమావేశమై తదుపరి ఐపీఎల్ మ్యాచ్ లన్నింటిని రద్దు చేస్తున్నట్లు తెలిపింది.

### ఇంకా ఆడాల్సిన మ్యాచ్ లు

మార్చి 22న ప్రారంభమైన ఐపీఎల్ మే 25న ముగియాల్సి ఉంది. మొత్తం 74 మ్యాచులు 65 రోజులపాటు జరగాల్సి ఉంది. మే 20న క్వాలిఫయర్ 1 (హైదరాబాద్ లో), మే 21న ఎలిమినేటర్ (హైదరాబాద్ లో )మే 23న క్వాలిఫయర్ 2 ( కోల్‌కతాలో) మే 25న ఫైనల్ ( కోల్‌కతాలో) జరగాల్సి ఉంది. అయితే భారత్ పాక్ ఉద్రిక్తత పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు అంటే మే 8(పంజాబ్ ఢిల్లీ మ్యాచ్ )తో కలిపి 58 ఐపీఎల్ మ్యాచ్ లు జరిగాయి. మిగతా 16 మ్యాచ్ లు ఎపుడు ఎక్కడ నిర్వహిస్తారనేదానిపై బీసీసీఐ త్వరలోనే స్పష్టత ఇవ్వనుంది.

### టాప్ లో గుజరాత్

ఐపీఎల్ 18 సీజన్ లో మొత్తం 10 జట్లు పోటీ పడగా ఇప్పటి వరకు ఆడిన మ్యాచ్ లలో గుజరాత్ టైటాన్స్ జట్టు టేబుల్ లో 16 పాయింట్లతో (0.793)రన్ రేట్ తో టాప్ ప్లేస్ లో ఉంది. తర్వాత స్థానాల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 16 పాయింట్లతో రన్ రేట్ (0.482) కారణంగా రెండో ప్లేస్ లోఉంది. తర్వాత మూడో స్థానంలలో 15 పాయింట్లతో పంజాబ్, 14 పాయింట్లతో ముంబై నాల్గో స్థానంలో ఉన్నాయి.

### నాలుగు జట్లు ఎలిమినేట్

13 పాయింట్లతో ఐదో స్థానంలో ఢిల్లీ, 11 పాయింట్లతో కోల్ కతా ఆరోస్థానం, 10 పాయింట్లతో లక్నో ఏడో స్థానంలో ఉన్నాయి. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు టోర్నమెంట్ ఎలిమినేట్ అయ్యాయి.

టాప్ స్కోరర్ గా సూర్య కుమార్ యాదవ్

ఐపీఎల్ 18 సెషన్ లో 12 ఇన్నింగ్స్ లు ఆడిన ముంబై బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 510 రన్స్ తో టోర్నమెంట్ టాపర్ గా ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ 509, శుభ్ మన్ గిల్ 508, ఆర్సీబీ నుంచి విరాట్ కోహ్లీ 505, గుజరాత్ బ్యాట్స్ మెన్ బట్లర్ 500 పరుగులతో ఉన్నారు.

### 20 వికెట్లు తీసిన ప్రసిద్ధ కృష్ణ

గుజరాత్ బౌలర్ ప్రసిద్ధ కృష్ణ 11 ఇన్నింగ్సుల్లో 20 వికెట్లు తీసి మొదటి స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత చెన్నై బౌలర్ నూర్ అహ్మద్ 12 ఇన్సింగ్సులు ఆడి 20 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. ఇక ఆర్సీబీ నుంచి హాజిల్ వుడ్, ముంబై నుంచి ట్రెంట్ బౌల్ట్ చెరో 18 వికెట్లతో మూడు, నాలుగు స్థానంలో ఉన్నారు.

### అభి షేక్

అత్యధిక వ్యక్తిగత స్కోర్ : అభిషేక్ వర్మ 144 పరుగులు (సన్ రైజర్స్)

అత్యధిక సిక్సులు: నికోలస్ పూరన్ 34 (లక్నో)

అత్యధిక స్కోర్ జట్టు: 286 ( సన్ రైజర్స్)

# నటిగా ఫెయిలతే త్రిష సైకాలజిస్ట్!

అందాల త్రిష సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వరసగా సీనియర్ హీరోలతో ఛాన్సులందుకుంటూ బిజీగా ఉంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తైన సినిమాలు కొన్ని అయితే కమిట్ అయిన చిత్రాలు మరికొన్ని. ఇవన్నీ సక్సెస్ అయితే త్రిష కెరీర్ కి ఇంకొన్నాళ్లు తిరుంగుడదు. వయసుతో సంబంధం లేకుండా కొత్త అవకాశాలు అందుకోల్గుతుంది. నటిగా ఇప్పటికే చాలా సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో సుదీర్ఘ అనుభవం సంపాదించింది. త్రిషకు తీరని డ్రీమ్ రోల్స్ ఏవైనా ఉన్నాయా? అంటే ప్రిన్సెస్ తరహా పాత్రలు ఒక్కటే మిగిలి ఉన్నాయి. అలాగే లేడీ ఓరియేంటెడ్ నాయికగానూ ప్రూవ్ చేసుకోలేకపోయింది మినహా దాదాపు అన్ని రకాల పాత్రలు పోషించింది. ఇదంతా ఒకే ఒకవేళ త్రిష నటి అవ్వక పోయి ఉంటే? ఇంకే రంగంలో ఉండేది? అన్న ప్రశ్న ఆమె ముందుకెళ్లింది.దీనికి అమ్మడు ఏమని బధులిచ్చిందో తెలుసా? మంచి సైకాలజిస్ట్ ను అయ్యేదాన్ని అని తెలిపింది. నటనకంటే ముందే సైకాలజిస్ట్ అవ్వాలనుకుందిట. ఆ రకమైన చదువులు పూర్తి చేసిందిట. అదే సమ యంలో అందాల పోటీల్లో కూడా పాల్గొనడంతో అక్కడ సక్సెస్ అవ్వడంతో యాడ్స్ లో నటించే ఛాన్సులు రావడం... అదే సమయంలో సినిమాకి అవకాశం రావడంతో జీవితం కొత్త టర్నింగ్ తీసుకుందని తెలిపింది.త్రిష %–%నీ మనసు నాకు తెలుసు%–% అనే తెలుగు చిత్రంతోనే ఇక్కడ కెరీర్ ప్రారంభించింది. అటుపై %–%వర్షం%–, –%నువ్వొస్తానంటే నేనొద్దంటానా%–, –%అతడు%–, –%పౌర్ణమి%–, –%స్టాలిన్%–% లాంటి వరుస విజయవంతమైన చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. రెండు దశాబ్ధాలకు పైగా తెలుగులో కెరీర్ కొనసాగించింది. ఇప్పటికీ నవతరం భామల నుంచి పోటీని ఎదుర్కుంటూ సినిమాలు చేస్తుంది.



అనుపమ పరమేశ్వరన్ సంప్రదాయ చీర లుక్‌లో రాయల్‌గా కనిపిస్తోంది





అషరెడ్డి యొక్క తాజా శైలి ఎంపిక స్వచ్ఛమైన ఫ్యాషన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com